

మేరా చిత్తూర్ మహాన్..

కేంద్ర సంస్థలపై ప్రత్యేక కథనం..

... మధ్యపేజీల్లో

ఈనాడు
చిత్తూరు
సోమవారం 14 ఆగస్టు 2017 16 పేజీలు

మువ్వన్నెల పండుగకు.. ముస్తాబు

- మైదానంలో ఏర్పాట్లు దాదాపు పూర్తి
- వర్షంతో రిహార్సల్స్‌కు అంతరాయం
- తిరుపతి నగరం తేజోమయం

పంద్రాగస్టు వేడుకలకు తిరుపతి ముస్తాబవుతోంది. కార్యక్రమ వేదిక తారక రామ మైదానంలో ఏర్పాట్లు దాదాపుగా పూర్త య్యాయి. చిన్నచిన్న పనులు మిగిలి ఉండగా.. వర్షం కారణంగా ఇబ్బంది కలుగుతుందున్న కొన్ని పనులు వాయిదా వేశారు. నగరంలో విద్యుద్దీకరణ, సుందరీకరణ పనులు పూర్తి చేశారు. రేణిగుంట విమానాశ్రయం ప్రాంగణంలో సుందరీకరణ కనువిందు చేస్తోంది. ఇప్పటికే రాజధాని నుంచి వీవీపీల రాక మొదలైంది. రాష్ట్ర ప్రొటోకాల్ విభాగం తోపాటు సీఎం భద్రత విభాగం అధికారులు తిరుపతిలో మకాం వేసి పర్యవేక్షిస్తున్నారు.



ఆదివారం మధ్యాహ్నం కవాతు చేస్తున్న పోలీసులు

ఈనాడు, తిరుపతి

రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రతిబింబించేలా రూపొందిస్తున్న శకటాలు ఇంకా పూర్తి కావాల్సి ఉంది. 12 శాఖలకు చెందిన శకటాలను ఈసారి స్వాతంత్ర్య వేడుకల్లో ప్రదర్శించనున్నారు. ఆదివారం రాత్రి వరకూ ఇంకా ఓ రూపం దాల్చుకోలేదు. కొన్ని ప్రాథమిక దశలోనే ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నంకల్లా తుది రూపు దిద్దుకుంటాయని అధికారులు చెబుతున్నారు. మైదానంలో ప్రదర్శనత తర్వాత ఈ శకటాలను తిరుపతి వీధుల్లో తిప్పేందుకు అడ్డంకిగా ఉన్నాయన్న కారణంగా ప్రధాన రహదారుల్లోని చెట్ల కొమ్మలను కార్పొరేషన్ తొలగిస్తోంది. దీనిపై పర్యావరణ ప్రేమికుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

వరణుడి దోబూచులాట


ఆదివారంతో ముందస్తు సాధన (రిహార్సెల్స్)ను ... మిగతా 7లో

రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో నిర్వహించే స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం సాయంత్రమే ఇక్కడికి చేరుకోనున్నారు. ఈ సందర్భంగా సుమారు రూ.21 కోట్ల విలువైన పనులకు సంబంధించిన ఫలాలను ప్రజలకు అంకితం చేయనున్నారు. ప్రభుత్వం కొత్తగా చేపట్టనున్న రెండు పథకాలకు ఇక్కడే శ్రీకారం చుట్టనున్నారు. సోమవారం సాయంత్రం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నేరుగా అవిలాల గ్రామా

- సీఎం చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు
- పార్టీ అంతర్గత భేటీపై ఉత్కంఠ

ఈనాడు-తిరుపతి

కల సాకారం.. నేడు శ్రీకారం



నికి చేరుకుని.. అక్కడ రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన గృహాలను ప్రారంభించనున్నారు. ప్రభుత్వం 2009లో ఇక్కడ 7400 ఇళ్లను మంజూరు చేసింది. నాటి నుంచి పనులు నత్తనడకన సాగాయి. ఇటీవలే ఊపందుకొని. . 504 ఇళ్లు అందుబాటులోకి వచ్చాయి. ఇందుకు రూ. 14.22 కోట్ల వ్యయం చేశారు. సోమవారం 360 ఇళ్లను లబ్ధిదారులకు సీఎం అందజేయనున్నారు. మిగిలిన వాటిని స్కావెంజర్స్ కాలనీ నుంచి ఇక్కడికి తరలించే వారికి కేటాయించనున్నారు. అక్కడ లబ్ధిదారులతో మాట్లాడిన అనంతరం పోలీస్‌శాఖలోని అవినీతి నిరోధక శాఖ, ఇంటెలిజెన్స్, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ భవన నిర్మాణాలను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. రెండేళ్ల క్రితం సుమారు రూ.6.92 కోట్ల ... మిగతా 7లో

పరిశ్రమలే.. ప్రాణనాడులు!

- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అన్ని వసతులు
- రెండేళ్లలో 430 పరిశ్రమలు
- జిల్లాలో లక్ష మందికి ఉపాధి
- 1500 మందికి 'స్టాండప్ ఇండియా' రుణాలివ్వడమే లక్ష్యం

'ఈనాడు' ముఖాముఖిలో పరిశ్రమలశాఖ జీఎం అనిల్‌కుమార్‌రెడ్డి

ఇంటర్వ్యూ



'నవ్యాంధ్రలోని ఏ జిల్లాలోనూ లేనివిధంగా మన చిత్తూరు జిల్లాలోనే ఎక్కువ పరిశ్రమలున్నాయి. రెండేళ్లలో మరిన్ని రానున్నాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు కుదిరాయి. రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల్ని ప్రోత్సహిందుకు దరఖాస్తు చేసుకున్న వారికి కేవలం 21రోజుల్లో స్పందించేలా విధానం తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం 'స్టాండప్ ఇండియా' పేరుతో ప్రోత్సహిస్తోంది. ఇలా రాబోయే రెండేళ్లలో పారిశ్రామిక రంగం ద్వారా జిల్లా దశదిశ మారబోతోంద'ని జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల స్వరూపం, లభించనున్న ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై 'ఈనాడు' ముఖాముఖిలో మాట్లాడారు. ఆ వివరాలు..

7లో

మ'హిమ' వీడుమా! మము బ్రోవుమా!



ఓ వైపు చలి. మరోవైపు పొగమంచు.. కాసేపటికి చిరుజల్లులు.. సేదదీరేందుకు చిన్నపాటి గూడు లేదు. వరుసల్లో దూరేందుకు సందులేదు. ఇదీ తిరుమలలో భక్తుల పరిస్థితి. వరుస సెలవులతో యాత్రికులు లక్షల్లో రావడంతో తితిదే ఏర్పాట్లు సరిపోవడం లేదు. వివరాలు 16లో



ఉల్లి కిలో రూ. 23

- ⭑ నేడు తిరుపతి రైతుబజారులో ప్రారంభం
- ⭑ రేపు చిత్తూరులో విక్రయాలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఉల్లి ధరలు ప్రజలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయి. పేద, మధ్యతరగతి వాసులు కొనుగోలు చేయలేని స్థాయికి ధరలు పెరిగాయి. ఉల్లి ధరల నియంత్రణ, తక్కువ ధరకే అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో రైతుబజార్ల ద్వారా రాయితీపై తక్షణమే విక్రయాలు ... మిగతా 7లో

జేసీబీ ఢీకొని యువకుడి దుర్మరణం





ప్రమాదానికి కారణమైన జేసీబీ

జేసీబీ ఢీకొని దుర్మరణం చెందిన వంశీ

మదనపల్లె (నేరవార్తలు), న్యూస్‌టుడే : జేసీబీ ఢీకొని ఓ యువకుడు దుర్మరణం చెందిన సంఘటన మదనపల్లె గ్రామీణ మండలంలో శనివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం మేరకు.. చిప్పిలి గ్రామం సమీపంలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణం జరుగుతోంది. ఈ ప్రాంతంలో ప్రభుత్వం రైతుల నుంచి భూములు తీసుకుని వారికి పరిహారం ఇచ్చింది. అయితే రైతుల నుంచి ప్రభుత్వం తీసుకున్న ప్రాంతంలో ఇసుక నిల్వలు ఉండటంతో కొంతమంది అక్రమార్కులు రాత్రుల్లో జేసీబీలతో ఇసుకను తోడి.. పగలు ట్రాక్టర్లతో పట్టణంలో విక్రయాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతు చలపతి తమ పొలంలోని ఇసుక విక్రయించాడు. జేసీబీలతో తోడేసిన మట్టిని చదునుచేసుకునేందుకు కురబలకోటకు చెందిన అబ్దుల్ అనే యువకుడికి చెందిన జేసీబీని పిలిపించి శనివారం రాత్రి గోతులను చదును చేయించాడు. జేసీబీ డ్రైవర్ ఆంజనేయులు పని చేస్తుండగా.. క్లీనర్ వంశీ (25) జేసీబీ చదునుచేస్తున్న ప్రాంతానికి కొంత దూరంలోకి వెళ్లి నిద్రించాడు. ఇదే సమయంలో మదనపల్లె గ్రామీణ మండలం వేంపల్లె పంచాయతీలోని జొన్నల్లగడ్డకు చెందిన సాంబశివ తన జేసీబీతో ఇసుకను అక్రమంగా తోడేందుకు వెళ్లాడు. ఇసుక దిబ్బల మధ్య నిద్రిస్తున్న వంశీని గుర్తించకుండా జేసీబీని పోనివ్వడంతో.. జేసీబీ తొట్టె తగిలి వంశీ అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో సాంబశివ జేసీబీని వదిలేసి పోలీస్‌స్టేషన్లో లొంగిపోయాడు. యువకుడు మృతి చెందిన విషయం తెలుసుకున్న రూరల్ ఎస్సై సునీల్‌కుమార్ సంఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృత దేహాన్ని శవపరీక్ష నిమిత్తం ప్రాంతీయ వైద్యశాల మార్చురీకి తరలించారు. జేసీబీ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి ప్రమాదానికి కారణమైన జేసీబీని స్టేషన్‌కు తరలించారు.

సరకులను దారిమళ్లించిన కేసులో నిందితుల అరెస్టు

రూ.63 లక్షల విలువైన ఆస్తి స్వాధీనం



అరెస్టు చేసిన నిందితులను చూపుతున్న పోలీసులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని శ్రీసిటీలో గల ఆల్‌స్టామ్ పరిశ్రమలో విలువైన కంచు సరకులను దారి మళ్లించి, విక్రయించిన కేసులో నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ నరసింహులు తెలిపారు. ఆల్‌స్టామ్ పరిశ్రమలో వారం రోజుల కిందట ఉద్యోగి సాయంతో పరిశ్రమకు వచ్చే సరకులను రహస్యంగా ప్రత్యేకవాహనంలో దారి మళ్లించి, శ్రీకాళహస్తిలోని ఓ పరిశ్రమకు విక్రయించిన విషయమై కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులైన చెన్నైకి చెందిన సుందర్‌దీనదయాళన్ (31), సత్యవేడు మండలం ఆరూరునకు చెందిన సురేంద్ర, మాదనపాళెంనకు చెందిన గుర్రప్ప (52), నాగలాపురం మండలం గొల్లవారికండ్రిగకు చెందిన మునివేలు (49), సత్యవేడు మండలం చిన్నఈటిపాకంనకు చెందిన మునిరాజ (24), కారూరునకు చెందిన సురేష్ (23), మల్లావారిపాళెంనకు చెందిన ఎం.రవిరెడ్డి (59)లను ఆదివారం కారూరు వద్ద పోలీసులు అరెస్టుచేశారు. చోరీకి గురైన రూ.63లక్షల సరకుతో పాటు, అందుకు ఉపయోగించిన లారీ, క్రేనులను స్వాధీనం చేసుకున్నారు.

కోళ్లలారీ బోల్తా

రూ.4 లక్షలు ఆస్తినష్టం



మృతిచెందిన కోళ్లను తీసుకెళ్తున్న ప్రజలు

నడింపల్లి(చంద్రగిరి), న్యూస్‌టుడే: పూతలపట్టు-నాయుడుపేట జాతీయమార్గం నడింపల్లి వద్ద ఆదివారం ఉదయం పారంకోళ్లతో వస్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వాహన డ్రైవరుతో పాటు మరో నలుగురు వ్యక్తులు సురక్షితంగా బయటపడ్డారు. లారీలోని సుమారు రూ.4 లక్షల విలువైన కోళ్లు మృతిచెందాయి. పోలీసులు తెలిపిన సమాచారం మేరకు చిత్తూరు నుంచి నెల్లూరు జిల్లా సూళ్లూరుపేటకు శనివారం అర్ధరాత్రి బయలుదేరిన కోళ్ల లారీ నడింపల్లి వద్ద ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించే యత్నంలో అదుపుతప్పింది. రోడ్డుపక్కన ఉన్న కాల్వలోకి దూసుకెళ్లి బోల్తాపడింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలికి చేరుకున్నారు. నడింపల్లితో పాటు పరిసర గ్రామాలకు చెందిన గ్రామస్థులు వాటిని గోనెసంచుల్లో తీసుకెళ్లారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో చోరీ

350 గ్రాముల బంగారు ఆభరణాల అపహరణ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో ఆదివారం భారీ చోరీ జరిగింది. క్రైమ్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాలమేరకు.. కడప జిల్లా నందలూరుకు చెందిన అక్బర్‌అలీఖాన్ సతీమణి హుసేన్ బీ తన బంధువులతో కలిసి ఆదివారం ఉదయం తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంది. పీలేరులో జరుగుతున్న తమ బంధువుల వివాహానికి హాజరయ్యేందుకు ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సు కోసం వేచి ఉండగా ఆమె బ్యాగ్‌లో ఉంచుకున్న 350గ్రాముల బంగారు ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీచేశారు. బస్టాండ్‌లో అధిక రద్దీ ఉండడంతో ఇదే అదనుగా దొంగలు విజృంభించారు. బాధితురాలు క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

మిద్దెపై నుంచి పడి వృద్ధురాలు మృతి

కలకడ, న్యూస్‌టుడే : మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ ఎర్రయ్యగారిపల్లెకు చెందిన వృద్ధురాలు కె.మల్లేశ్వరమ్మ (65) ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి కిందపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హెడ్‌కానిస్టేబుల్ సూరిబాబు ఆదివారం తెలిపారు. మల్లేశ్వరమ్మ శనివారం రాత్రి అన్నం తిన్న తరువాత మిద్దెపైకి వెళ్లి పడుకుంది. రాత్రి రెండున్నర గంటల సమయంలో మరుగుదొడ్డికి వెళ్లేందుకు గాను కిందికి వస్తుండగా ప్రమాదవశాత్తు మిద్దెపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడింది. కుమారుడు చికిత్స నిమిత్తం పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు.

కారు ఢీకొని రైతు ..

గుర్రంకొండ, న్యూస్‌టుడే : మండలంలోని చిట్టిబోయనపల్లె సమీపంలో బుట్టాచెరువు పక్కన రహదారిపై కారు ఢీకొనడంతో కౌలు రైతు అక్కడికక్కడే మృతి చెందాడని పోలీసులు తెలిపారు. చెర్లోపల్లె పంచాయతీ ఏటుకూరివారిపల్లె నివాసి ఆంజనేయులు (40) స్థానిక ఇందిరమ్మకాలనీ సమీపంలో కౌలుకు భూమి తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. శనివారం రాత్రి పొలం నుంచి ద్విచక్రవాహనంలో ఇంటికి వెళుతుండగా బుట్టాచెరువు పక్కన రహదారిపైన రాయచోటి నుంచి వస్తున్న కారు ఢీకొనడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు.

పాముకాటుకు బాలుడి ...



మృతిచెందిన బాలుడు సంతోష్

చార్వాకానిపల్లె(పెనుమూరు), న్యూస్‌టుడే: పాముకాటుకు గురై బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని చార్వాకానిపల్లె పంచాయతీ సీఎస్ అగ్రహారం కాలనీలో ఆదివారం జరిగింది. గ్రామస్థుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన శివకుమార్, అమరావతి దంపతుల కుమారుడు సంతోష్(4) శనివారం రాత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటిలో పడుకున్నాడు. ఇంటిలోకి చొరబడిన పాము బాలుణ్ని కాటేసింది. విషయాన్ని తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెంటనే వైద్య సహాయం కోసం స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం చిత్తూరుకు తరలించారు. సకాలంలో చికిత్స అందకపోవడంతో బాలుడు మరణించాడు. బాలుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఆచార్య దామోదరానికి 'ఇండియాస్ టాప్ హయ్యర్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ అవార్డ్'



అవార్డు అందుకుంటున్న ఉపకులపతి ఆచార్య దామోదరం

తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య దామోదరం ప్రతిష్ఠాత్మక 'ఇండియాస్ టాప్ హయ్యర్ ఎడ్యుకేషన్ లీడర్‌షిప్ అవార్డు' అందుకున్నారు. న్యూదిల్లీలో శనివారం జరిగిన ప్రపంచ పదవ విద్యారంగ సదస్సులో ఈ అవార్డును ఆచార్య దామోదరం శ్రీలంక విద్యాశాఖ మంత్రి వీఎస్ రాధాకృష్ణన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఎస్వీయూ పరిధిలో ఉన్నత విద్యారంగానికి సంబంధించి నూతన విద్యావిధానాలను అమలు చేయడం, గ్రీన్ క్యాంపస్, సాంకేతిక విద్యను బలోపేతం చేయడం, విదేశీ విశ్వవిద్యాలయాలతో పరిశోధన ఒప్పందాలు కుదుర్చుకోవడం, పాలదర్శక పాలన, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయడం, పాలనా వ్యవహారాలను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌కు శ్రీకారం చుట్టడం తదితర అంశాల్లో ఆచార్య దామోదరం చూపిన ప్రత్యేక శ్రద్ధను గుర్తిస్తూ ఈ అవార్డును అందజేసినట్లు సదస్సు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య దామోదరం సదస్సులో మాట్లాడుతూ విద్యారంగంలో ప్రపంచదేశాలతో పోటీపడాలంటే భారత్‌లో ఉన్నత విద్యారంగంలో మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సి ఉందని, ఆ దిశగానే ఎస్వీయూను ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

తవణంపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తెల్లగుండ్లపల్లె ఎస్టీకాలనీలో కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఎస్సై గోరీశంకర్ కథనం మేరకు తెల్లగుండ్లపల్లె ఎస్టీకాలనీకి చెందిన సుబ్రహ్మణ్యంమండడి (60) కుటుంబ కలహాలతో శనివారం రాత్రి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సుబ్రహ్మణ్యం మండడి కుమారుడు, కోడలు కొద్ది రోజులుగా తరచూ గొడవలు పడేవారు. కోడలు చిత్తూరులో ఓ దుకాణంలో పనిచేస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కొడుకు, కోడలు అనేక పర్యాయాలు గొడవలు పడటంతో పెద్దలు పంచాయితీలు చేసి సర్ది చెప్పారు. శనివారం రాత్రి సైతం గొడవ పడ్డారు. సుబ్రహ్మణ్యంమండడి మనస్తాపం చెంది సమీపంలోని పొలంలో చింతచెట్టుకు ఉరివేసుకుని చనిపోయాడు. ఉదయం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోరీశంకర్ వివరించారు.

ప్రత్యేక ప్రతిభావంతులు స్ఫూర్తిదాయకం

☛ అనిశా అదనపు డీజీ ఆర్.పి.ఠాగూర్ ☛ ఆదిత్యమోహతా-బీఎస్ఎఫ్ 'ఇన్ఫినిటీ 2017' ముగింపు



సైకిల్ ర్యాలీ విజేతకు బహుమతి అందిస్తున్న అనిశా అదనపు డీజీ ఆర్.పి.ఠాగూర్

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ప్రజల్లో దేశభక్తిని పెంచడంతోపాటు వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ప్రత్యేక ప్రతిభావంతులు చూపిన ప్రతిభ స్ఫూర్తిదాయకమని అవినీతి నిరోధక శాఖ అదనపు డీజీ ఆర్.పి.ఠాగూర్ పేర్కొన్నారు. ఆదిత్యమోహతా ఫౌండేషన్, బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రతిభావంతులు చేపట్టిన సైకిల్‌ర్యాలీ ఆదివారం సాయంత్రం స్థానిక భారతీయ విద్యాభవన్‌లో అనిశా డీజీ జెండా ఊపి ముగించారు. ప్రత్యేక ప్రతిభావంతులు ఈనెల 9వ తేదీన హైదరాబాద్ నుంచి బయలుదేరి 13వ తేదీన తిరుపతికి చేరుకునేలా ర్యాలీని చేపట్టారు. ర్యాలీ ముగింపు కార్యక్రమానికి అనిశా అదనపు డీజీ, అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మహంతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఠాగూర్ మాట్లాడుతూ.. ప్రత్యేక ప్రతిభావంతులు సమాజంలో ఎన్నో విజయాలు సాధిస్తుండగా.. సాధారణ ప్రజలు వివిధ కారణాలతో నిరాశ చెందడం సరికాదన్నారు. సైకిల్ యాత్రలో ప్రతిభ చూపిన వారికి అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్ ఐజీ పి.ఎస్.సంధు, అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మహంతి, అలిపిరి సీఐ శ్రీనివాసులు, బీఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

బస్సు ఢీకొని ద్విచక్ర వాహనదారుడు ...



సంఘటనా స్థలంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట- తిరుపతి మార్గంలోని పారిశ్రామికవాడ వద్ద ఆదివారం రాత్రి జరిగిన ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు మృతిచెందిన ఉదంతం ఇది. రేణిగుంట పట్టణ పోలీసుల కథనం ప్రకారం... ఆదివారం రాత్రి తిరుపతి నుంచి కడపకు వెళుతున్న ఆర్టీసీ బస్సు పారిశ్రామికవాడ సమీపంలోని పెట్రోల్ బంక్‌వద్ద రోడ్డు దాటుతున్న ఓ ద్విచక్ర వాహనదారుడిని ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు ఎవరనేది ఇంకా వివరాలు తెలియరాలేదు. పోలీసులు మృతదేహాన్ని పరీక్షల నిమిత్తం ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. రేణిగుంట పట్టణ ఎస్సై మోహన్ నాయక్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.


విద్యుత్తుకాంతుల్లో ఇస్కాన్ ఆలయం

కిట్టయ్య సేవలో తరిద్దాం రండి

✹ కృష్ణాష్టమికి ఇస్కాన్ ముస్తాబు ✹ మూడురోజుల పాటు సంబరాలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: శ్రీకృష్ణాష్టమి వేడుకలకు తిరుపతి ఇస్కాన్ మందిరం ముస్తాబైంది. ఓ వైపు స్వాతంత్య్ర దినోత్సవానికి.. మరోవైపు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు తిరుపతి వేదికైంది. ఇస్కాన్ ఆధ్వర్యంలో 14వ తేదీ నుంచి 16వ తేదీ వరకు మూడు రోజుల పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు, అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కళాకారులచే నాటికలు, నృత్యాలు, ఆకట్టుకునే విధంగా శ్రీకృష్ణుడి అవతారాలు.. దేవతామూర్తుల ప్రతిబింబాలు వెరసి ఆధ్యాత్మిక ఉట్టిపడేలా ఏర్పాట్లు చేశారు. రాధాగోవింద అష్టసఖులకు మూడు రోజుల పాటు వివిధ ప్రాంతాల నుంచి తెప్పించిన ఫలాలు, పుష్పాలు, ద్రాక్షా, కర్జూరం, చెరీస్, యాలుకలు వంటి వాటితో విశేషాలంకరణ చేయనున్నారు. వరుస సెలవులు కావడంతో అధిక సంఖ్యలో తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే మందిరం యాజమాన్యం ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్రత్యేక క్యూలైన్లు, వైద్య సదుపాయాలు, ప్రసాద వితరణ, తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేశారు.


భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వరుసలు

ఇస్కాన్ మందిరంలో నేడు

శ్రీ కృష్ణాష్టమి వేడుకలు సోమవారం నుంచి మూడు రోజుల పాటు జరగనున్నాయి. సోమవారం ఉదయం 4 గంటలకు మంగళ హారతి, శ్రీశ్రీ రాధాగోవింద అష్టసఖులకు విశేష లంకరణ, 7.30 గంటలకు దర్శన హారతి, అనంతరం హరినామ సంకీర్తన నడుమ దర్శనం, సాయంత్రం 5.30 గంటలకు భక్తులచే ప్రత్యేక భజనలు, ఇస్కాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 6.30 నుంచి 7.30 గంటల వరకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమం, 7.30 గంటల నుంచి ముఖ్య అతిథులుచే ధార్మిక సందేశం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

దశకంఠునిపై.. కుమారస్వామి వైభవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సాక్షాత్తు కైలాసపర్వతాన్ని.. తన దశకంఠాలపై ధరించిన.. రావణబ్రహ్మపై.. శ్రీవల్లీ, దేవసేన సమేతుడైన కుమారస్వామి చతుర్మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఆడికృత్తిక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి కుమారస్వామి దశకంఠునిపై ఆశీనులై భక్తులను అనుగ్రహించారు. ఉత్సవమూర్తులు ఉదయం హంస వాహనాన్ని అధిరోహించి పట్టణ వీధుల్లో ఊరేగారు. ఈ సందర్భంగా ఉత్సవమూర్తులకు విశేష అలంకరణలు చేపట్టారు. పట్టణ వీధుల్లో భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఏఈవో మోహన్, తనిఖీ అధికారి సుదర్శనం పాల్గొన్నారు.


దశకంఠునిపై పట్టణ వీధుల్లో ఊరేగుతున్న ఉత్సవమూర్తులు

శ్రీకాళహస్తీశ్వరాలయం.. భక్తజన సంద్రం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: దక్షిణ కైలాసంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తజనసంద్రంగా మారింది. ముక్కంటీశుని దర్శనం కోసం అశేష రీతిలో భక్తులు తరలివచ్చారు. ఆలయంలో ఏర్పాటు చేసిన క్యూలైన్లన్నీ నిండిపోయాయి. ఉదయం నుంచి రద్దీ కొనసాగుతూ వచ్చింది. ఆర్జిత అభిషేకాల నిర్వహణకు అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. భక్తుల తాకిడి ఎక్కువగా ఉండటంతో స్వామి, అమ్మవార్ల ఆలయాల్లో లఘుదర్శనాన్ని అమలు చేశారు. ప్రధానంగా వరుసగా సెలవులు రావడంతో తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలతో పాటు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు తరలివరావడంతో రద్దీ ఏర్పడింది. ఎన్నడూ లేని విధంగా రూ.200 ప్రత్యేక దర్శనం టిక్కెట్లకు జనం బారులు తీరడం గమనార్హం. ఆలయంలో నిర్వహించే రాహు, కేతు సర్పదోష నివారణ పూజా టిక్కెట్లు ఎక్కువగా అమ్ముడుపోయాయి. ఆలయ అధికారులు భక్తుల మధ్య తొక్కిసలాటలు తలెత్తకుండా క్యూలైన్లను పర్యవేక్షించారు. ఉదయం నుంచి రాత్రి ఆలయం మూసే సమయానికి దాదాపు 30 వేల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ఉండవచ్చునని అధికారగణం భావిస్తోంది.


ముక్కంటి దర్శనార్థం క్యూలైన్లల్లో నిరీక్షిస్తున్న భక్తులు

మంచిమాట

ఆదర్శాన్ని అంటిపెట్టుకునే ఉండండి. ముందుకుసాగండి. చిన్నచిన్న పొరపాట్లను పట్టించుకోకండి. కార్యరణరంగంలో దోషాలనే దుమ్ము రేగవలసిందే. దాన్ని భరించలేని సున్నిత మనస్కులను అస్త్రసన్యాసం చేయనీయండి. – స్వామి వివేకానంద

తిరుపతి

అమ్మవారి సేవలో ఈనాడు

తిరుచానూరు; ఉదయం; 5.00-5.30: సుప్రభాతం; 5.30-6.00: సహస్ర నామార్చన; 6.00-7.00: నిత్యార్చన; 7.00-8.00: మొదటి గంట, నైవేద్యం; 10.30-12.00: కల్యాణోత్సవం; 8.00-6.00: సర్వదర్శనం; 5.00-6.00: ఊంజల్‌సేవ; 6.00-7.00: రాత్రిగంట, నైవేద్యం; 7.00-8.45: సర్వదర్శనం; 9.00: ఏకాంత సేవ.

-న్యూస్‌టుడే, తిరుచానూరు

స్వతంత్ర సమరంలో తిరునగరం!

స్వాతంత్ర్య పోరాటంలో జిల్లాకు ప్రత్యేక స్థానం ఉంది. ఎందరో మహానుభావులు బ్రిటీష్ వారితో పోరాడారు. మదనపల్లె, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో ఉద్యమం ఉవ్వెత్తున సాగింది. పోరాటంలో భాగంగా మహాత్మాగాంధీ తిరుపతికి విచ్చేశారు. ఆయన తిరిగిన వీధికి గాంధీ వీధి అనిపేరు పెట్టారు. స్వాతంత్ర్య వచ్చిన తొలినాళ్లల్లో కల్యాణీ డ్యాం ఏర్పాటు చేసి తిరుపతి ప్రజలకు తాగునీటి అవసరాలు తీర్చుతున్నారు. తిరుపతి వేదికగా జరుగుతున్న పంద్రాగస్టు వేడుకల్లో భాగంగా నగర ప్రాధాన్యం తెలిపే కథనాలు ఇలా..

- న్యూస్‌టుడే, తిరుపతి(సాంస్కృతికం)

రాజవీధే.. నేటి గాంధీరోడ్డు



తిరుపతి నగరానికి నడిబొడ్డున నిత్యం వేలాది మందితో విరాజిల్లే గాంధీరోడ్డు ఒక నాడు.. రాజవీధిగా పిలవబడేది. రాజుల పాలనా సమయంలో గాంధీరోడ్డులో అంతఃపురం కూడా ఉండేదని శాస్త్రవేత్తలు, పండితులు పేర్కొంటున్నారు. అటుతర్వాత ఇదే వీధి పెద్దఅంగడి వీధిగా పిలవబడింది. అటు తర్వాత పెద్దబజారు వీధిగా గుర్తింపబడింది. పెద్దబజారు వీధి, చిన్నబజారు వీధి తిరుపతిలో కీలకమైన వ్యాపార కేంద్రాలుగా ఖ్యాతికెక్కాయి. నేటికీ చిన్నబజారు వీధి మాత్రం ఎలాంటి పేరుమార్పు లేకుండా ముందుకెళ్తోంది. కానీ, పెద్దబజారు వీధి స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో గాంధీరోడ్డుగా స్థిరపడింది. దీనికి కారణం.. గాంధీరోడ్డులోని నాలుగు కాళ్ల మండపం వద్ద మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమ సందర్భంలో ప్రజలను చైతన్య పరిచేందుకు ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం ఆవశ్యకతను తెలియజేసేందుకు గాంధీ నడియాడిన పెద్దబజారు వీధికి నాటి తిరుపతికి చెందిన స్వాతంత్ర్యోద్యమ కారులు గాంధీరోడ్డుగా నామకరణం చేశారు. తిరుపతి ఒక గ్రామంగా పురుడు పోసుకున్న సందర్భంలో ప్రస్తుత నాలుగు కాళ్ల మండపమే ప్రధాన రచ్చబండగా ఉండేది. కూలీలు కావాలన్నా, కూరగాయలు కావాలన్నా ఇక్కడే లభించేవి. తిరుపతి గ్రామం నుంచి పట్టణంగా, పట్టణం నుంచి నగరంగా మారినా సంస్కృతి మాత్రం చెక్కుచెదరలేదు. ఇప్పటికీ నాలుగుకాళ్ల మండపం వద్ద కూలీలు దొరుకుతారు. కూరగాయలూ దొరుకుతాయి. అంతేకాదు.. తిరుపతికి సంబంధించిన ప్రధాన కూరగాయల మార్కెట్ ఒకప్పుడు నాలుగుకాళ్ల మండపం వద్ద ఉండేది. నగరం ఎంతో విస్తరించినా తిరునగరి ప్రజలు మాత్రం నాలుగు కాళ్ల మండపాన్ని ప్రత్యేకంగా గౌరవిస్తున్నారు. గాంధీరోడ్డుతో పాటుగా తిరునగరిలో ప్రతి ప్రాంతం గురించి 'తిరువీధులు' అనేపుస్తకంలో ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖకు చెందిన ఆచార్య పేట శ్రీనివాసులురెడ్డి అనేక అంశాలను, చరిత్రాత్మక విశేషాలను పొందుపరిచారు.



సామాన్యులకు స్వాతంత్ర్య ఫలాలు



ఎస్వీయూలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఆవిష్కరించిన కల్యాణి డ్యాం పైలాన్

న్యూస్‌టుడే, తిరుపతి(ఎస్వీ విశ్వవిద్యాలయం): భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక తొలిగా నాటి భారత పాలకులు శ్రీకారం చుట్టింది.. వ్యవసాయ రంగం అభివృద్ధికే. ఇటు వ్యవసాయానికి, అటు ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత పరిష్కారానికి చొరవ చూపారు. ఈ క్రమంలోనే చిత్తూరు జిల్లాకు తలమానికమైన కల్యాణీ డ్యాం పురుడు పోసుకుంది. డ్యాం ఏర్పాటు కాస్త ఆలస్యమైనా.. ప్రధాని చేతుల మీదుగానే పురుడుపోసుకోవడంతో డ్యాంకు ఉన్న ప్రాధాన్యతను చాటిచెప్పినట్లైంది. నాటి భారత ప్రధాని ఇందిరా గాంధీ కల్యాణీ డ్యాంకు సంబంధించిన శిలాఫలకాన్ని(పైలాన్)ను శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఆవిష్కరించారు. అది నేటికీ చెక్కుచెదరలేదు. శేషాచల కొండల మీదుగా ప్రవహించే నీటిని ఒడిసిపట్టి తిరునగరి ప్రజల దాహార్తిని తీర్చాలన్న లక్ష్యంతో డ్యాంకు 1972 ఫిబ్రవరి 3వ తేదీన ఎస్వీయూ వేదికగా శంకుస్థాపన చేశారు. వాస్తవానికి కల్యాణీ డ్యాం పైలాన్‌ను ఇందిరాగాంధీ ఆవిష్కరించే సమయంలో ఆనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వ పాలకులెవరూ కార్యక్రమంలో పాల్గొనలేదు. భద్రతాకారణాల రీత్యా ఇందిరాగాంధీ ఎస్వీయూలోనే కల్యాణీడ్యాంకు శంకుస్థాపన చేశారు. డ్యాం ప్రస్తుతం టెక్నాలజీ పరంగా ఎంతో పురోగతిని సాధించింది. ఇందుకు సంబంధించిన శిలాఫలకం(పైలాన్)ను ఎస్వీయూలోని బయోటెక్నాలజీ విభాగం సమీపంలో ఆవిష్కరించారు. ఇలా భారత స్వాతంత్ర్యం సందర్భంగా జరిగిన ప్రణాళికల్లో భాగంగానే కల్యాణీ డ్యాం ఏర్పాటైందని రైతులు, అధికారులు, శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. తిరుపతిలో జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన కల్యాణీ డ్యాం ప్రాధాన్యతను సంతరించుకుంది.

తిరంగ పండుగకు ప్రయాణికుల ప్రాంగణాలు సిద్ధం



తిరుపతి రైల్వేస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ తెర

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: తిరుపతి తారకరామ స్టేడియంలో జరగనున్న పంద్రాగస్టు రాష్ట్ర వేడుకలను తిరుపతికి వచ్చే శ్రీవారి భక్తులు, ప్రయాణికులు తిలకించే విధంగా ఆర్టీసీ బస్టాండ్, రైల్వేస్టేషన్ భారీ ఎలక్ట్రానిక్ తెరలను ఏర్పాటు చేశారు. తిరుపతి బస్టాండ్‌లో ఎక్కువ మంది వీక్షించేలా చెన్నై బస్టాండ్ వద్ద ఒక తెరను, రైల్వేస్టేషన్ ప్రధాన ద్వారం వద్ద మరో తెరను ఉంచారు. వేడుకలను తిలకించాలన్న ప్రజలకు ప్రత్యక్ష ప్రచారం చేసేలా ఈ తెరలను రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాల శాఖ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. తిరుపతి బస్టాండ్, రైల్వేస్టేషన్, ఎస్వీయూ ఆవరణం, సభా ప్రాంగణం వద్ద మరో మూడు తెరలను ఏర్పాటు చేశారు. ఆదివారం ఎస్వీయూ స్టేడియంలో నిర్వహించిన ప్రదర్శనలు, సైనికుల, పోలీసుల కవాతు ప్రత్యక్ష ప్రసారం చేశారు. స్థానికులు, ప్రయాణికులు ఆసక్తిగా తిలకించారు.

బస్టాండ్, రైల్వేస్టేషన్‌లో

డాగ్‌స్క్వాడ్ తనిఖీలు

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: పంద్రాగస్టును పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకున్నారు. ఆర్పీఎఫ్ సీఐ నాగార్జునరావు ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్ సిబ్బంది స్టేషన్ ఆవరణంలోని పలు ప్రాంతాలలో ఆదివారం తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల బ్యాగులు, మరుగుదొడ్లు, వెయిటింగ్ హాల్స్, ఫుట్‌ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు తదితర ప్రాంతాలలో తనిఖీలు చేశారు.

నేలకొరిగిన చెట్లు

పురవీధుల్లో శకటాల ప్రదర్శన కోసమే..



కూలిన చెట్టు

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: పచ్చనిచెట్లు ప్రగతికి మెట్లు, ఊరంతా వనం.. ఆరోగ్యంగా మనం అనే నినాదాలతో అటవీశాఖ పంద్రాగస్టు వేడుకలలో ప్రదర్శన చేయనుంది. అదే అటవీశాఖ, నగరపాలక సంస్థలు సంయుక్తంగా నీడనిచ్చే చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమాన్ని చేపట్టాయి. తిరుపతి తారకరామ స్టేడియంలో స్వంతంత్ర దినోత్సవ వేడుకల్లో తితిదే శకటంతో పాటు 12 శకటాలను ప్రదర్శించనున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ పర్యాయం పంద్రాగస్టు వేడుకలలో ప్రదర్శించే శకటాలను ప్రజలు కూడా తిలకించే విధంగా పురవీధుల్లో ప్రదర్శించనున్నారు. ఈ నేపథ్యంలో శకటాలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని అధికారులు నిర్ణయించారు. ఎస్వీయూ స్టేడియం నుంచి బాలాజీ కాలనీ వరకూ ఒక వైపు చెట్ల కొమ్మలను తొలగించారు. చెట్టుకు ఉన్న చిన్నచిన్న రెమ్మలను తొలగిస్తే సరిపోయేది. ఏకంగా చెట్ల కొమ్మలనే నరికేస్తున్నారు.



చెట్టును నరుకుతున్న దృశ్యం

రైల్వే వంతెన వద్ద మరమ్మతులు

పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు మంత్రులు తదితరులు హాజరు కానున్న నేపథ్యంలో భద్రతాపరంగా ప్రతిచిన్న విషయాన్ని జాగ్రత్తగా తీసుకుంటున్నారు. బస్టాండ్ కూడలి నుంచి రామానుజ కూడలి మధ్య ఉన్న తిరుపతి ప్రధాన ప్రవేశమార్గంలోని రైల్వే వంతెనకు ఇరువైపులా రాళ్ల గుట్టలపై గుబురుగా పెరిగిన ముళ్ల కంచెలను తొలగించి మట్టి, ఇసుకతో మరమ్మతులు చేస్తున్నారు.

వర్షం.. సాధనకు కష్టం



విద్యార్థినుల ఇక్కట్లు

తిరుపతి(ఎస్‌బీఐకాలనీ), న్యూస్‌టుడే: నగరంలో నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వరుణుడు కొంతమేర అడ్డంకిగా మారాడు. వేడుకలకు ప్రధాన వేదికగా నిలిచిన తారకరామ స్టేడియంలో రోజు మార్చి రోజు వర్షం కురుస్తుండడంతో కవాతు, సాంస్కృతిక కార్యక్రమాల సాధనకు ఇబ్బంది ఏర్పడుతోంది. ఆదివారం ఉదయం 7.30 గంటల నుంచి 9గంటల వరకు వర్షం కురవడంతో కవాతు, సాంస్కృతిక కార్యక్రమాల సాధనకు వచ్చిన వారు వేచి ఉండక తప్పలేదు. సాధారణంగా ఉదయం 8గంటలకే సిబ్బంది సాధనకు వస్తుండగా వరుణుడితో కొంత ఇబ్బందికి గురవుతున్నారు. మైదానంలో వేసిన రోడ్డు, కంకర పొడితో కొంత మేరకు స్టేడియంలో వర్షం కురిసినా చిత్తడిగా మారకుండా ఉంటోంది. రోజు మార్చి రోజు కురుస్తున్న వర్షాన్ని ఎదుర్కొనేందుకు కలెక్టర్ ప్రద్యుమ్న అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.



నీటి తొలగింపు చర్యలు



మైదానంలో నిలిచిన నీరు



శిల్పారామంలో కళాకారుల కూచిపూడి నృత్య ప్రదర్శన ←

తిరుపతి

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఏర్పేడు, న్యూస్‌టుడే: కారు- లారీ ఢీ కొనడంతో పెనుప్రమాదం తప్పిన ఘటన పూతలపట్టు- నాయుడుపేట ప్రధాన రహదారిపై సీతారాంపేట సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. గుంటూరు నుంచి బెంగళూరుకు వెళ్తున్న కారును ఎదురుగా వస్తున్న ఓ లారీ అదుపుతప్పి ఢీకొంది. ఈ ఘటనలో కారు పాక్షికంగా దెబ్బతినగా ప్రయాణికులకు అదృష్టవశాత్తు బయటపడ్డారు.

నృత్యానందం

తిరుపతి(నగరం), న్యూస్‌టుడే: తిరుచానూరు రోడ్డులోని శిల్పారామంలో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా నిర్వహించిన నృత్య ప్రదర్శన సందర్శకులను కనువిందు చేసింది. ఆదివారం తిరుపతికి చెందిన సాయినాథ్ బృందం కళాకారుల కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శన జరిగింది. అందులో భాగంగా మహా గణపతి.., అదిగో అల్లదిగో.., శ్రీమన్నారాయణ.., లాహరి.. లాహరి తదితర పాటలకు కళాకారులు చేసిన నృత్యాలు సందర్శకులను అబ్బురపరిచాయి. కార్యక్రమంలో శిల్పారామం పరిపాలనాధికారి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: తిరుపతిలోని రైతుబజారులో కూరగాయల ధర(కిలో)ల వివరాలను ఎస్టేట్ అధికారి అక్తర్ షరీఫ్ తెలిపారు.

ఆదివారం నాటి ధరలు ఇలా... టమోటా- రూ.36, వంకాయలు- రూ.26,40 బెండకాయలు- రూ.24, మిరపకాయలు- రూ.35,45, కాకరకాయలు- రూ.30, బీరకాయలు- రూ.24, కాలిఫ్లవర్- రూ.25, అల్లం- రూ.45,60, క్యారెట్- రూ.56, క్యాబేజి- రూ.15, దొండకాయలు- రూ.20, సొరకాయలు- రూ.10, ఉర్లగడ్డలు- రూ.18, తెల్లగడ్డలు- రూ.60, ఎర్రగడ్డలు- రూ.30,32 చామగడ్డలు- రూ.30, కందగడ్డలు- రూ.40, పందిరి చిక్కుడు- రూ.38, గోరుచిక్కుడు- రూ.20, దోసకాయలు- రూ.18, అరటికాయ(1)- రూ.08, మునక్కాయలు- రూ.45, బీట్‌రూట్- రూ.30, ముల్లంగి- రూ.20, బీన్స్- రూ.40, ఆకుకూరలు- రూ.05. ఈ ధరలు సోమవారం ఉదయం 8 గంటల వరకు అమలులో ఉంటాయి.

పనిచేయని యంత్రం.. పట్టించుకోని యంత్రాంగం!



అత్యవసర విభాగంలో మూతపడిన ఎక్స్‌రే గది

- ప్రభుత్వ రుయాలో నిరుపయోగంగా వైద్యపరికరాలు
- ఆసుపత్రిలో మూలపడిన ఎక్స్‌రేలు..
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని వైనం

రాయలసీమలోనే అతిపెద్ద ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఒకటైన తిరుపతి రుయాకి ప్రతిరోజూ 1500 మంది నుంచి 2000 మంది రోగులు వైద్యసేవల కోసం వస్తుంటారు. చిత్తూరు జిల్లా నుంచే కాకుండా పక్కనే ఉన్న అనంతపురం, కడప ప్రాంతాల నుంచి రోగులు వస్తారు. ఆసుపత్రిలో వ్యాధి నిర్ధారణకు ఉపయోగించే కోట్లాది రూపాయల విలువైన వైద్యపరికరాలు మరమ్మతులకు గురై మూలనపడ్డాయి. వాటిని సకాలంలో బాగు చేయించి రోగులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అధికారులు అలక్ష్యం చేస్తున్నారు. దాంతో అటు రోగులకు వైద్యపరీక్షలు జరక్క.. ఇటు అరకొర వసతులతో వైద్యసేవలు అందిస్తున్న ఉద్యోగులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.

- న్యూస్‌టుడే, తిరుపతి(వైద్యవిభాగం)



గాయపడిన మోహన్

ప్రభుత్వ రుయా ఆసుపత్రిలో ఏడు పెద్ద ఎక్స్‌రేలు ఉండగా అందులో రెండు పనిచేస్తున్నాయి. ముఖ్యంగా అత్యవసర విభాగం వద్ద ఉన్న ఎక్స్‌రే పనిచేయక రెండు నెలలైంది. అవి మూలపడినా మరమ్మతులు చేయాల్సిన టీబీఎస్ కాంట్రాక్ట్ సంస్థ పట్టించుకోవడం లేదు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యపరికరాలను మరమ్మతులు చేసే కాంట్రాక్ట్‌లను దక్కించుకున్న సంస్థ అసలు ఆసుపత్రిలో మరమ్మతులకు గురైన వైద్యపరికరాలను సరిచేయడంపై దృష్టిసారించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పెద్ద ఎక్స్‌రే పనిచేయకపోవడంతో మొబైల్ ఎక్స్‌రేను రేడియోగ్రాఫర్ తీసుకు వస్తుండగా గత వారం ప్రమాదం జరిగింది.



ప్రమాదానికి కారణమైన మొబైల్ ఎక్స్‌రే

డీఎంఈ దృష్టికి సమస్య

ఎక్స్‌రే పరికరం మీదపడి రేడియోగ్రాఫర్ మోహన్ గాయపడిన సంఘటనపై సంబంధిత విభాగాధిపతి డాక్టర్ ఆర్.ఆనంద్ ఆసుపత్రికి వచ్చిన డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లారు. తిరుపతిలోని ఆసుపత్రుల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన డీఎంఈ ఇటీవల రుయా ఆసుపత్రిని సందర్శించారు. ఆసుపత్రిలోని సూపరింటెండెంట్‌తోపాటు విభాగాధిపతులతో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం డీఎంఈ ఎక్స్‌రే విభాగాన్ని పరిశీలించారు. మరమ్మతులకు గురైన ఎక్స్‌రేల స్థానంలో నూతన ఎక్స్‌రేలను కొనుగోలు చేయాలని సూచించారు. ప్రమాద సంఘటనలు చోటుచేసుకోకుండా చూడాలని టీబీఎస్ ప్రతినిధులకు సూచించారు.

నూతన ఎక్స్‌రేలకు ప్రతిపాదనలు

రుయా ఆసుపత్రిలో ఎక్స్‌రే పరికరాలు మరమ్మతులకు గురైన నేపథ్యంలో నూతనంగా మరో మూడు ఎక్స్‌రే యంత్రాలు కేటాయించాలని ప్రభుత్వానికి లేఖ రాశాం. ఆసుపత్రిలో మరమ్మతులకు గురైన వైద్య పరికరాలను సరిచేసే కాంట్రాక్ట్‌ను పొందిన టీబీఎస్ సంస్థ పరికరాల మరమ్మతు సక్రమంగా చేయడంలేదని ఏపీఎంఐడీసీ ఉన్నతాధికారులకు తెలిపాం. కాంట్రాక్ట్ సంస్థ ఆసుపత్రిలో మరమ్మతులను సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరాం.

- డాక్టర్ సిద్దానాయక్, సూపరింటెండెంట్, రుయా ఆసుపత్రి



మునికృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎంపీ చింతామోహన్ తదితరులు

మునికృష్ణకు ఘన నివాళి

తిరుపతి(ఎస్‌బీఐకాలనీ), న్యూస్‌టుడే: నగరంలోని అంబేడ్కర్ భవన్ ఛైర్మన్ దివంగత వై.మునికృష్ణయ్యకు ఘన నివాళులు అర్పించారు. స్థానిక బాలాజీకాలనీలో ఉన్న శ్రీ చల్లప్పమేస్త్రి మెమోరియల్ అంబేడ్కర్ భవన్‌లో ఆదివాం ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పి.చెంగల్రాయులు అధ్యక్షతన దివంగత వై.మునికృష్ణయ్య సంతాప సభను నిర్వహించారు. కార్యక్రమంలో తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ, తుడా ఛైర్మన్ నర్సింహయాదవ్, మాజీ ఎంపీ చింతామోహన్, డాక్టర్ సుధారాణి, డాక్టర్ సుకుమార్ దంపతులు హాజరై ఘనంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కె.భూపాల్, కార్యదర్శి ఎల్.సుబ్రమణ్యం, కోశాధికారి టి.మునిరత్నం, రామమూర్తి, జిల్లా నుంచి వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుపతి సినిమా



ప్రతాప్ - నేనే రాజు నేనే మంత్రి
జయశ్యామ్- జయ జానకీ నాయక
విఖ్యాత్- లై
బిగ్‌సినిమా- లై
వేల్‌రామ్స్-నేనేరాజు నేనేమంత్రి
జగత్- ఫిదా
శ్రీనివాస- నక్షత్రం
కృష్ణతేజ- నేనేరాజు నేనేమంత్రి
సంధ్య - లై
సీవీఎస్- నక్షత్రం
మినీ ప్రతాప్- ఫిదా
శ్రీనివాసతేజ-టైలేట్ (హిందీ)
పీజీఆర్- జయ జానకీ నాయక
తేజ - గౌతమనంద
ఐ.ఎస్.మహల్- శమంతకమణి
పళణి- జయ జానకీ నాయక

సమాజ హితం.. 'కళ' అభిమతం

ఎంపీ శివప్రసాద్

తిరుపతి(సాంస్కృతికం), న్యూస్‌టుడే: సమాజ హితం.. 'కళ' అభిమతమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సినారె సంస్మరణార్థం తిరుపతి ఫిలిం సొసైటీ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు స్థానిక మహతి కళాక్షేత్రంలో నిర్వహించిన 'మనసు పాడింది సన్నాయి పాట' కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చిత్తూరు ఎంపీ శివప్రసాద్ మాట్లాడుతూ తానూ ఒక కళాకారుడినని, కళలను, కళాకారులను ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

తిరుపతి ఫిలిం సొసైటీ వందలాది మంది కళాకారులను ఆదరించిందని గుర్తుచేశారు. తిరుపతి ఎమ్మెల్యే సుగుణమ్మ మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం కళలను ప్రోత్సహిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో రాష్ట్రంలో సాంస్కృతిక విభాగాన్ని బలోపేతం చేస్తున్నారని పేర్కొన్నారు. నిరంతరం కళాకారుల ప్రదర్శనతో తిరుపతి నగరం ప్రత్యేక ఆకర్షణను సంతరించుకుందని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం తితిదే ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు డాక్టర్ చదలవాడ కృష్ణమూర్తి మాట్లాడుతూ ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిలో నిరంతరం కళా ప్రదర్శనలు జరగాలని ఆకాంక్షించారు.



కార్యక్రమంలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న ముఖ్య అతిథులు



నృత్యం చేస్తున్న కళాకారిణి

ఆకట్టుకున్న అలనాటి పాటలు

మనసు పాడింది సన్నాయి పాట కార్యక్రమంలో భాగంగా ఆదివారం సాయంత్రం చంద్రతేజ(విల్సన్), మాన్య చందన, గణేష్ తదితరులు పాడిన 'అహనా పెళ్లిఅంట', 'పగలే వెన్నెల', 'రావెనా చెలియా', 'అయ్యయ్యో బ్రహ్మయ్య' తదితర పాటలను పాడి అలరించారు. ప్రణతిశ్రీ, మోక్షశ్రీ ప్రదర్శించిన భరతనాట్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త పీసీ రాయలు, ఫిలిం సొసైటీ ఛైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, అధ్యక్షులు గురివిరెడ్డి, కార్యదర్శి శేషగిరి రావు, కోశాధికారి బుజ్జిబాబు నాయుడు, సుబ్రహ్మణ్యం, బండి మధుసూధన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, ప్రసాద్, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్ర

మంత్రులు స్వాతంత్ర్య దినోత్సవంపై దృష్టిపెట్టాలి

జీవకోన(తిరుపతి), న్యూస్‌టుడే: మంత్రులు నంద్యాల ఎన్నికల పైనే కాకుండా, తిరుపతిలో నిర్వహించబోయే స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపైనా దృష్టిపెట్టాలని వైకాపా ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.రాజేంద్ర అన్నారు. తిరుపతి నగరంలోని వైకాపా కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతిలో నిర్వహించే వేడుకలను వదిలేసి, రాజకీయ లబ్ధికోసం నంద్యాలలోనే మంత్రులు తిష్ఠవేశారని ఆరోపించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, బాలిశెట్టి కిషోర్, చింతా రమేష్‌యాదవ్, బాష, కిషోర్, వేణు, కృపావతి, సాయి, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

తితిదే ఆధ్వర్యంలో జెండా పండుగ

తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తిరుపతిలోని తితిదే పరిపాలనా భవనం వెనుకవైపు ఉన్న మైదానంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మంగళవారం ఉదయం 7 గంటలకు పంద్రాగస్టు వేడుకలు ప్రారంభంకానున్నాయి. జెండా వందనం అనంతరం తితిదే కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ సింఘాల్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. విధుల్లో ఉత్తమ సేవలు అందించిన వివిధ విభాగాలకు చెందిన 137 మంది ఉద్యోగులకు 5గ్రాముల వెండి డాలర్, ప్రశంసాపత్రాలు అందజేస్తారు. చివరగా సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి.

శ్రీవారికి రూ.51 లక్షల విరాళం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారికి ఆదివారం రూ.51 లక్షల విరాళం వచ్చింది. నిత్య అన్నప్రసాదం ట్రస్టు కింద రూ.21.23 లక్షలు, బాలాజీ ఆరోగ్య వరప్రసాదానికి ట్రస్టు కింద రూ.10 లక్షలు, శంకర నేత్రాలయ ట్రస్టుకు రూ.4.65 లక్షలు, బర్డ్‌కు రూ.5 లక్షలు, వేదపరిరక్షణ ట్రస్టుకు రూ.లక్ష వంతున భక్తులు విరాళాలను సమర్పించారు. బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని ట్రస్టుకు రూ.16,116 అమెరికన్ డాలర్లను ఓ భక్తుడు అందచేశారు. తిరుమల జేఈవో కార్యాలయ సమీపం ఆదిశేషు విశ్రాంతి సముదాయంలోని దాతల విభాగంలో అధికారులను కలిసి విరాళానికి సంబంధించిన డీడీలను దాతలు సమర్పించారు.

డయల్ యువర్ ఎస్పీ రద్దు

చిత్తూరు(నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరగనున్న డయల్ యువర్ ఎస్పీ, పోలీసు గ్రీవెన్స్‌సెల్ కార్యక్రమాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ ఎస్వీ రాజశేఖర్‌బాబు తెలిపారు. కొన్ని కారణాల రీత్యా సోమవారం ఉదయం నిర్వహించాల్సిన కార్యక్రమం రద్దయ్యిందన్నారు. వచ్చే సోమవారం నుంచి యథావిధిగా కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన వివరించారు.



మమతకు బంగారు పతకం, ప్రశంసాపత్రాన్ని అందిస్తున్న నిర్వాహకులు

రాష్ట్ర జిమ్నాస్టిక్ పోటీల్లో మమత జయకేతనం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: జిమ్నాస్టిక్ రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీకాళహస్తి తెలుగుగంగ గిరిజన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థిని మమత తమదైన రీతిలో రాణించింది. తొమ్మిదో తరగతి చదువుతున్న ఈ విద్యార్థిని జిల్లా స్థాయి పోటీల్లో స్వర పతకాన్ని దక్కించుకున్న విషయం తెలిసిందే. కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి ప్రారంభమైన పోటీల్లో జిల్లా తరఫున పాల్గొంది. అద్భుతమైన ప్రదర్శనతో ప్రత్యర్థులను మట్టికరిపించి రాష్ట్ర స్థాయి పోటీల్లో విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమెను జిమ్నాస్టిక్ పోటీల రాష్ట్ర కార్యదర్శి రామారావు, జిల్లా కార్యదర్శి శివకుమార్లు ప్రశంసపత్రంతో పాటు బంగారు పతకంతో సత్కరించారు. జాతీయ స్థాయి పోటీలకు మమత పాల్గొంటుందని కోచ్ వెంకటయ్య తెలిపారు.



కలికిరిలో శాంతిర్యాలీ నిర్వహిస్తున్న హిందూముస్లిం సోదరులు

హిందూముస్లిం సోదరుల శాంతి ర్యాలీ

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే : దేశంలోని ఉన్న అన్నిమతాల వారు అన్నదమ్ముల్లా కలసిమెలసి ఉండాలని కోరుతూ హిందూముస్లిం సోదరులు కలికిరిలో ఆదివారం శాంతిర్యాలీ నిర్వహించారు. జమియత్ ఉలామా తెలుగు రాష్ట్రాల అధ్యక్షులు మౌలానా హఫీజ్, పీర్ షబ్బీర్‌సాహెబ్‌ల పిలుపు మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ముస్తఫా హజరత్ ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించారు. 'మతోన్మాదం వద్దు.. మానవత్వమే ముద్దు.. భారతదేశం ప్రేమకు నిలయం.. హిందూముస్లిం భాయీ భాయి..' తదితర నినాదాలతో కూడిన ప్లకార్డులు పట్టుకుని, జాతీయజెండాలతో తహసీల్దారు కార్యాలయం నుంచి కలికిరి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో అసూయ, ద్వేషం, మతోన్మాదం పారదోలి మనుషుల మధ్య స్నేహ, సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ర్యాలీలో మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్యారెడ్డి, వర్మ, జాఫర్, అలీ హజరత్, వల్లీవుల్లాహ్, విద్యార్థి నాయకుడు నరేష్‌కుమార్, మసూద్, ఎస్టీడీ హరి, శంకర్‌గిరి, ఎస్టీరమణ, మున్వర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జెండా పండుగకు ప్రజాప్రతినిధులకు ఆహ్వానం

చిత్తూరు(విద్య), న్యూస్‌టుడే: ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని పాఠశాలల్లో జరిగే 71వ స్వాతంత్ర్య వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని పాఠశాల విద్య కమిషనర్ సంధ్యారాణి ఉత్తర్వులు జారీచేశారు. పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేసే కార్యక్రమానికి మండల పరిషత్ ప్రాదేశిక(ఎంపీటీసీ), జిల్లా పరిషత్ ప్రాదేశిక (జడ్పీటీసీ) సభ్యులను సంబంధిత ప్రధానోపాధ్యాయులు ఆహ్వానించాలని సూచించారు. పాఠశాల యాజమాన్య కమిటీ అధ్యక్షుడు, సభ్యులు తదితరులు కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలని ఆమె కోరారు.

21 మండలాల్లో వర్షం

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: నైరుతి రుతుపవనాల ప్రభావంతో శనివారం రాత్రి జిల్లాలోని 21మండలాల్లో ఓ మోస్తరు నుంచి తేలికపాటి వర్షం కురిసింది. యాదమరి మండలంలో 96.0మిమీటర్లు, తవణంపల్లె 59.6, గంగాధరనెల్లూరు 50.2, పెనుమూరు 48.0, గుడిపాల 36.4, చిత్తూరు 27.0, కురబలకోట 26.0, తిరుపతి గ్రామీణ 22.4, తిరుపతి నగరం 19.6, బంగారుపాళ్యం 12.6, శాంతిపురం 5.4, వి.కోట 4.2, బైరెడ్డిపల్లె 2.4, పలమనేరు, కుప్పం, రామకుప్పం, పిచ్చాటూరు మండలాల్లో 2.2, చంద్రగిరి 2.0, గుడిపల్లి 1.4, గంగవరం 1.2, రేణిగుంట మండలంలో 1.0మిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఈ నెలలో సాధారణ వర్షపాతం 117.4మిమీ. కురవాల్సి ఉండగా.. ఇప్పటివరకు 73.6మిమీటర్ల మేర వర్షం కురిసింది.

పట్టుగూళ్ల ధరలు

కనిష్ఠం	300.00
గరిష్ఠం	390.10
సగటు	327.33

టమోటా ధరలు

ఏ.గ్రేడ్	40.00-48.00
బి.గ్రేడ్	23.00-38.00

పరిశ్రమలే.. ప్రాణనాడులు!

ఈనాడు: జిల్లాలో పరిశ్రమల స్థాపనపై భారీ ప్రకటనలు చేస్తున్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న కంపెనీలు స్థాపనలో వెనకబడుతున్నాయి. ఉపాధి లభిస్తున్న తీరూ అలాగే ఉంది. మార్పు ఎప్పటి నుంచి కన్పిస్తుంది?

జీఎం : సత్యవేడు శ్రీసిటీతో కలిపి జిల్లాలో రూ.8,578 కోట్ల పెట్టుబడితో దాదాపు 6వేల పరిశ్రమలున్నాయి. వీటిలో 93,393 మంది ఉపాధి పొందుతున్నారు. రూ.20వేల కోట్ల పెట్టుబడితో 430 పరిశ్రమలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అవి త్వరలోనే జిల్లాకు రానున్నాయి. వీటిలో 300 సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు. ఇవన్నీ ఏడాదిలో పూర్తవుతాయి. 130 భారీ పరిశ్రమల్లో 65 వరకు ఏడాదిలో పూర్తవుతాయి. మిగిలినవి రెండేళ్లలో సాకారమవ్వచ్చు. ఇవన్నీ ప్రారంభమైతే దాదాపు లక్ష మందికి ఇక్కడే ఉపాధి లభిస్తుంది. నవ్యాంధ్ర విడిపోయినప్పటి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో రూ.900 కోట్ల పెట్టుబడితో 1300 పరిశ్రమలు వచ్చాయి. 25 వేల మంది ఉపాధి పొందారు.

ఈ: కొత్తగా పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ఎలాంటి ప్రోత్సాహం ఇస్తున్నారు?

జీఎం: ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అన్ని విధాలా సహకారమందిస్తున్నాం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోనే స్పందించి అనుమతులిస్తున్నాం. ఈ ఏడాది వివిధ రకాల పరిశ్రమల స్థాపనకు 359 దరఖాస్తులొస్తే వాటిలో నాలుగు తప్పా అన్నింటికీ అనుమతులిచ్చాం. పలు కారణాలతో ఆ నాలుగింటిని తిరస్కరించాల్సి వచ్చింది.

ఈ: జిల్లాలో భౌతిక వనరుల పరంగా అనేక అనుకూలతలు ఉన్నాయి. ఇక్కడ వారి యూనిట్లు ప్రారంభించేందుకు పారిశ్రామికవేత్తల ఆలోచన సరళి ఎలా ఉంది?

జీఎం: జిల్లా అటు బెంగళూరు.. ఇటు చెన్నై నగరాలకు దగ్గరగా ఉండడం పెద్ద అనుకూలత. కృష్ణపట్నం పోర్టు పక్కనే ఉంది. వారి ఉత్పత్తులను త్వరగా ఎగుమతి చేసే వీలు ఉంది. అందుకే చిత్తూరు జిల్లాపై ఆసక్తి చూపుతున్నారు. పరిశ్రమల స్థాపన విషయంలో పక్క రాష్ట్రాల కంటే మన వద్ద విధానాలు బాగున్నాయి. స్వేచ్ఛ ఉంది. అన్ని రకాల మౌలిక వసతులున్నాయి. శ్రామికశక్తి, మంచి వాతావరణం మరెక్కడా లభించదు. ఇలాంటి కారణాలే పరిశ్రమల స్థాపనకు మూలం.

ఈ: రాయలసీమలో కరవు ప్రభావం కొన్ని దశాబ్దాలుగా తీవ్రంగా ఉంది. పరిశ్రమలు భారీ ఎత్తున వస్తున్నా నీటి కొరత వేధిస్తోంది కదా?

జీఎం: ప్రస్తుతానికి నీటి కొరత వాస్తవమే. శ్రీకాళహస్తి ప్రాంతంలోని సిరామిక్, హీరో, అపోలో టైల్స్, శ్రీసిటీలోని పరిశ్రమలకు తెలుగుగంగ నీళ్లను ఇచ్చేందుకు కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపించాం. హంద్రీ-నీవా పనులు పూర్తి కావొస్తున్నాయి. హంద్రీ-నీవా నీళ్లు పశ్చిమ ప్రాంతంలో ఏర్పాటయ్యే పరిశ్రమలకు ఉపయోగపడతాయి. అవసరమైతే పరిశ్రమల కోసం ప్రత్యేకంగా ఓ రిజర్వాయర్ ఏర్పాటుకు అనుమతి కోరుతామని కలెక్టర్ చెప్పారు.

ఈ: జిల్లా ప్రగతిని పెంచే తాజా పరిశ్రమలేంటి?

జీఎం: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు గార్మెంట్స్, ఎలక్ట్రానిక్స్, సిరామిక్ అని మూడు క్లస్టర్లుగా విభజించుకోవచ్చు. పశ్చిమ ప్రాంతాల్లో గార్మెట్, టెక్స్‌టైల్స్ పరిశ్రమలు అధికంగా వస్తున్నాయి. కుప్పం, చిత్తూరు, వి.కోట, శాంతిపురం, చంద్రగిరి, వాయల్పాడు, గంగవరం మండలాల్లో ఇవి ప్రారంభమై.. వివిధ దశల్లో ఉన్నాయి. రేణిగుంట ఎలక్ట్రానిక్ క్లస్టర్‌గా మార్పు చెందుతోంది. చరవాణిల తయారీ కంపెనీ సెల్‌కాన్ ఇప్పటికే ప్రారంభమవగా, కార్బన్ కూడా రానుంది. 'డిక్షన్' కంపెనీ వస్తోంది. వీరు కెమెరా, టీవీ, ఎల్‌ఈడీ బల్బులు, వాషింగ్ మిషన్లు తదితరాలను ఇక్కడ తయారు చేస్తారు. సిరామిక్ క్లస్టర్లకు శ్రీకాళహస్తి ప్రాంతం నెలవుగా మారింది. ఇక్కడ ఇటీవల సీఎం కొన్ని పరిశ్రమల్ని ప్రారంభించారు కూడా.

ఈ: కేంద్ర ప్రభుత్వ 'స్టాండప్ ఇండియా' నినాదం. విధానంగా మారిందా? స్థానిక యువత ఏ మేరకు అందిపుచ్చుకోగలిగారు?

జీఎం: యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు రుణాలిచ్చి ప్రోత్సహించడమే స్టాండప్ ఇండియా లక్ష్యం. ప్రతి బ్యాంకు నుంచి ఇద్దరికి (ఇద్దరిలో ఎస్సీ, ఎస్టీ, మహిళ ఉండాలి) రూ.కోటి వరకు రుణాలిచ్చే సౌకర్యం ఈ పథకం ద్వారా లభిస్తోంది. తీసుకున్న రుణాలతో పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్ (వాహనాలు వంటివి), పశువుల, పాల డెయిరీ, వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటు వంటి వ్యవసాయ అనుబంధమైన ఉపాధి వనరులను సృష్టించాలి. రుణం పొందేవారి వయస్సు 18-50 ఏళ్ల మధ్యలో ఉండాలి. మన జిల్లాలో 1500 మందికి రుణాలివ్వాలని కలెక్టర్ ప్రద్యుమ్న లక్ష్యంగా నిర్ణయించారు. ఇది మామూలు విషయం కాదు. డీఆర్‌డీఏ, మెప్మా, డిక్కీ (దళిత్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ)ల సహకారంతో లక్ష్య సాధన దిశగా ముందుకెళుతున్నాం.

ఈ: సాండప్ ఇండియా పథకం కింద రుణాలివ్వడంలో, అర్హులను గుర్తించడంలో జాప్యం జరుగుతోందన్న భావన ఉంది. మీరేమంటారు?

జీఎం: ప్రస్తుతానికి ఆన్‌లైన్ ద్వారా 223 దరఖాస్తులు వచ్చాయి. అందులో 101 మంజూరు చేయగా, 91 మందికి రుణ పంపిణీ జరిగింది. డీఆర్డీఏ, మెప్మా, డిక్కీల ద్వారా మరో 3వేల దరఖాస్తులు తీసుకున్నాం. ఇప్పటికే మండలాల్లో స్టాండప్ ఇండియా మిత్ర (రీసోర్స్ పర్సన్)లను గుర్తించాం. వీరి ద్వారా దరఖాస్తు చేసుకున్న వారందరికీ విడతల వారీగా పథకం గురించి అవగాహన కల్పిస్తాం. నిజంగా అవసరమున్న లబ్ధిదారుల్ని గుర్తించి వారి దరఖాస్తులను మాత్రమే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం. ఆ తర్వాతే రుణం మంజూరు. కొత్త వారికి బ్యాంకులు రూ.లక్షల్లో రుణాలు ఇవ్వాలంటే కష్టం. ఇవ్వరు. వారు నిబంధనల ప్రకారం నడుచుకుంటారు. ఇప్పటికే బ్యాంకులకు మంచి పరిచయం ఉన్న వ్యక్తులకు ప్రాధాన్యత ఉంటుంది. అందుకే డీఆర్డీఏ, మెప్మాల నుంచి దరఖాస్తులు తీసుకున్నాం. సెప్టెంబర్ నుంచి బ్యాంకుల వెంట పడతాం. రుణం కచ్చితంగా అవసరమున్న అర్హులకు న్యాయం చేస్తాం.

ఈ: స్టాండప్ ఇండియాలో రుణాలకు రాయితీ ఉంటుందా? ఎలా వర్తిస్తుంది?

జీఎం: స్టాండప్ ఇండియా లక్ష్యం రుణం ఇవ్వడం మాత్రమే రాయితీ కాదు. ఎవరికీ రాయితీలు ఉండవు. పరిశ్రమల స్థాపనకు రుణం పొందే వారికి మాత్రమే మా శాఖ తరపున రాయితీ ఇస్తున్నాం. కచ్చితంగా మేమిచ్చే రాయితీలను ఉపయోగించుకుంటే బాగా అభివృద్ధి చెందవచ్చు.

- ఈ పథకం ద్వారా రుణం పొంది పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే పురుషులకు రుణంలో 15%తో గరిష్ఠంగా రూ.20 లక్షల, మహిళలకు 25%తో రూ.30లక్షల వరకు రాయితీ అందిస్తాం. ఎస్సీ, ఎస్టీ పురుషులకు 35%తో, మహిళలకు రూ.45%తో రూ.75 లక్షల వరకు రాయితీ లభిస్తుంది.
- ఆయా పరిశ్రమలకు విద్యుత్తు ఛార్జీల్లోనూ సడలింపు లభిస్తుంది. అయిదేళ్ల పాటు యూనిట్‌కు ఒక్క రూపాయి చొప్పున రాయితీ ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు రూపాయిన్నర వస్తుంది.
- సేల్స్ ట్యాక్స్‌లో 100% రాయితీ లభిస్తుంది.
- వడ్డీలోనూ సబ్సిడీ ఉంటుంది. అయిదేళ్ల పాటు పావలా వడ్డీ మాత్రమే వర్తిస్తుంది.
- ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో భూమి కొనుగోలు చేసినా రుణంలో 25%తో రూ.10 లక్షల వరకు రాయితీ లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీలకు 50%తో రూ.20 లక్షల రాయితీ ఉంటుంది.

ఈ: ఈ రాయితీలు అన్ని రకాల పరిశ్రమలకూ వర్తిస్తాయా?

జీఎం: చిన్నిపాటి మార్పులతో అన్ని రకాల పరిశ్రమలకు వర్తిస్తాయి. సాధారణంగా పరిశ్రమలు రూ.25లక్షలలోపు పెట్టుబడి ఉంటే సూక్ష్మ, రూ.5కోట్ల వరకు ఉంటే చిన్న, రూ.10కోట్ల వరకు ఉంటే మధ్యమ, రూ.10కోట్లకు పైన ఉంటే పెద్ద తరహా పరిధిలోకి వస్తాయి. పరిశ్రమల శాఖ రాయితీలు సూక్ష్మ, చిన్న తరహా వాటికి వర్తిస్తాయి. మాధ్యమ, పెద్ద పరిశ్రమలకు పాక్షికంగా వర్తిస్తాయి. పురుషులకు, మహిళలకు 15% నుంచి 45% వరకు రాయితీలివ్వడంతో పాటు విద్యుత్తు ఛార్జీల్లోనూ తగ్గింపు ఉంటుంది. ఇక సేల్స్‌టాక్స్ విషయంలో మాధ్యమ పరిశ్రమలకు అయిదేళ్ల పాటు 75%, పెద్ద పరిశ్రమలకు ఏడేళ్ల పాటు 50% రాయితీ లభిస్తుంది.

ఈ: అంటే పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికే రాయితీలు ఇస్తున్నారా?

జీఎం: స్టాండప్ ఇండియా ఉద్దేశం రుణాలివ్వడమే. రాయితీ ఇస్తున్నామని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వారికి మాత్రమే మాశాఖ తరపున రాయితీలు ఇస్తున్నాం. ఎస్సీ, ఎస్టీలకు మాత్రం ట్రాన్స్‌పోర్ట్ సెక్టార్‌ను ఏర్పాటు చేసుకున్నా రాయితీ లభిస్తుంది. సేవా రంగం కిందకి వచ్చే జేసీబీ యంత్రం, ట్రాక్టర్లు, బస్సులు, లారీలు వంటి వాహనాలను కొనుగోలు చేసుకోవచ్చు.

ముమ్వన్నెల పండుగకు.. ముస్తాబు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. దీనికి అనుగుణంగా ఆదివారం ఉదయం కవాతుతోపాటు అన్ని సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనే ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎలాంటి దుస్తులు, వేషాలు ధరిస్తారో వాటితో పూర్తిస్థాయి సన్నద్ధతో రావాలని అధికారులు ఆదేశించారు. దీనికి అనుగుణంగా ఉదయమే అందరూ పూర్తిస్థాయి సన్నద్ధతో తారకరామ మైదానానికి చేరుకున్నారు. అయితే, ఒక్కసారిగా భారీ వర్షం కురవడంతో మైదానం చిత్తడిగా మారిపోయింది. చిత్తడి నేలలోనే సాధన చేస్తే దుస్తులు దెబ్బతింటాయన్న కారణంగా రిహార్సల్స్ మధ్యాహ్నానికి వాయిదా వేశారు. అప్పటికీ మైదానంలో పెద్దగా మార్పు లేకపోవడంతో సాధారణ దుస్తుల్లోనే విద్యార్థులు, కళాకారులు సాధన చేశారు. సోమవారం ఉదయం అందరికీ విశ్రాంతి ఇవ్వాలని అధికారులు ముందుగా నిర్ణయించినప్పటికీ, సోమవారం ఆఖరిగా మరోమారు రిహార్సల్స్ చేయించాలని నిర్ణయించారు.

నగరం.. దేదీప్యమానం

రాష్ట్రస్థాయి వేడుకలు కావడంతో అధికారులు తిరుపతి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. ప్రముఖులు వచ్చే మార్గాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేశారు. ఎక్కడా చెత్త లేకుండా అవసరమైన మేరకు సిబ్బందిని నియమించారు. అన్ని రహదారుల్లో, కూడళ్లలో, డివైడర్ల వెంబడి విద్యుద్దీకరణ చేపట్టారు. రాత్రివేళ ఎటు చూసినా తిరుపతి నగరం వెలుగులీనుతూ కన్పిస్తోంది. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలకు కూడా విద్యుత్తు దీపాలను అమర్చారు. విమానాశ్రయం నుంచి తిరుపతికి వచ్చే ప్రధాన రహదారులు బా విద్యుత్తు వెలుగులతో ధగధగ మెరిసిపోతున్నాయి. పలు ప్రాంతాల్లో ప్రత్యేకంగా అందమైన మొక్కలను ఏర్పాటు చేశారు.

మిగిలి ఉన్న పనులు

రాష్ట్రస్థాయి వేడుకలు అయినప్పటికీ స్థానికత ప్రతిబింబించాలనే ఉద్దేశంతో ప్రధాన వేదికకు ఎదురు భాగంలో చంద్రగిరి కోట, వెనుక భాగంలో అలిపిరి కొండ తరహా నమూనాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ పనులు సోమవారం చేపట్టే అవకాశాలు ఉన్నాయి. వర్షం వస్తే ఇబ్బంది కలుగుతుందన్న ఉద్దేశంలో ఈ ఏర్పాట్లపై ఆచీతూచీ అడుగులేస్తున్నారు. ప్రధాన వేదిక వద్ద పూలతో అలంకరణ చేపట్టాల్సి ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను తిలకించే ప్రధాన వేదికపైన ఇంకా పనులు పూర్తి చేయాల్సి ఉంది. వాహనాలను పార్కింగ్ చేసి వచ్చే ప్రాంతం బురదమయంగా మారిపోయింది. ఆ ప్రదేశంలో రాతిపొడిని చల్లుతున్నారు. మరోవైపు వర్షం వచ్చినా గ్యాలరీల్లో కూర్చుని వీక్షించేందుకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు చెబుతున్నా ఆదివారం కురిసిన వర్షం కారణంగా ఓ గ్యాలరీలోని పైకప్పు నేలకొరిగింది. దీంతో వెంటనే దాన్ని తొలగించి మళ్లీ బిగించారు.

అతిథులకు సకల మర్యాదలు

వేడుకలకు వస్తున్న రాష్ట్రస్థాయి నేతలతోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులకు స్వాగత మర్యాదలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ బాధ్యతను రెవెన్యూ విభాగానికి అప్పగించారు. నగరంలోని ప్రధాన హోటళ్లతో పాటు తితిదే అతిథి గృహాల్లోని గదులన్నింటినీ తమ అధీనంలోకి తీసుకున్నారు. అధికారులు, సిబ్బంది స్థాయిని బట్టి గదులు కేటాయిస్తున్నారు. కవాతు చేసే సిబ్బంది కొంతమందికి శ్రీవారి పాదాల వద్ద ఉన్న శ్రీకృష్ణదేవరాయ అతిథి గృహంలో వసతి కల్పించారు. మరికొందరికి గోవిందరజస్వామి సత్రాలు, ఎస్వీ అతిథి గృహాల్లో బస కల్పించారు.

ప్రతిభకు పురస్కారాలు

పోలీస్‌తోపాటు వివిధ శాఖల్లో పనిచేసే ఉద్యోగులకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్‌శాఖలో 74 మంది, ఇతర శాఖల్లో సుమారు 20 మంది వరకు అవార్డులు అందుకోనున్నారు. రెండు ఉత్తమ పాఠశాలలను అధికారులు ఎంపిక చేశారు. వీరికి కూడా అవార్డులను ఇవ్వనున్నారు.

కల సాకారం.. నేడు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి) వ్యయంతో వీటి నిర్మాణం ప్రారంభించారు. ఈ భవనాలను పోలీస్‌శాఖకు అందించనున్నారు. ఈ కార్యక్రమాలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి తిరుపతిలోని పద్మావతి అతిథి గృహానికి చేరుకోనున్నారు. ఇక్కడ స్వయం సహాయ బృందాలకు చెందిన మహిళలు అంతర్జాతీయ విపణిలో దొరికే వస్తువులు సైతం గ్రామాల్లో అందజేసేలా కొత్త పథకానికి శ్రీకారం చుడుతున్నారు. ఇందుకోసం కొత్తగా ఈ-కామర్స్‌ను ప్రారంభించనున్నారు. ఇందుకోసం సుమారు 30 గ్రామాల నుంచి ఎంపిక చేసిన ఎస్‌హెచ్‌జీ మహిళలను ఇక్కడికి రప్పించనున్నారు. మరోవైపు కుప్పం నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో సేంద్రీయ వ్యవసాయ క్షేత్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం నిశ్చయించారు. దీనికి అనుగుణంగా కుప్పంలోని కొందరు రైతులకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ అందించే కార్యక్రమాన్ని తిరుపతి నుంచి ప్రారంభించనున్నారు. తద్వారా రానున్న రోజుల్లో స్వయం సహాయక బృందాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేయడంతోపాటు వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేందుకు రైతులను సిద్ధం చేయనున్నారు. దీంతోపాటు జిల్లా పరిధిలో పార్టీ పరిస్థితిని సమీక్షించి నేతలు, కార్యకర్తలకు తగిన దిశానిర్దేశం చేయనున్నారు.


అధికారిక కార్యక్రమాలన్నీ పూర్తయ్యాక తెదేపా అధినేతగా చంద్రబాబు నాయుడు జిల్లాలోని ఆ పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. జిల్లాలో పార్టీ పరిస్థితి, కొందరు నేతల తీరుపైన గట్టిగానే హెచ్చరికలు జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశంపై పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. తొలి రోజు ముఖ్యమంత్రి పర్యటన క్షణం తీరిక లేకుండా రూపొందించారు. మంగళవారం ఉదయం 8.55 గంటలకు తారకరామా మైదానానికి చేరుకుని జాతీయ జెండాను ఎగురవేయనున్నారు. ఆ తర్వాత జరిగే కార్యక్రమాలను తిలకించి ఉదయం 11.30 గంటలకు ఇక్కడి నుంచి విమానాశ్రయం బయల్దేరి ప్రత్యేక విమానంలో వెళ్లనున్నారు.

ఉల్లి కిలో రూ.23

(మొదటి పేజీ తరువాయి) ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రైతుబజార్ల ద్వారా ఉల్లి విక్రయాలకు మార్కెటింగ్ శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో ఉల్లి కిలో ధర రూ.32-రూ.35లు పలుకుతోంది. ఈ ధర మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. ఉల్లి పంట విస్తారంగా సాగయ్యే జిల్లాల్లో తీవ్ర వర్షాభావంతో పంట విస్తీర్ణం తగ్గిపోవడంతో దిగుబడులు పడిపోవడమే ధరల పెరుగుదలకు కారణమైంది. ఎలాంటి లాభాపేక్ష లేకుండా వినియోగదారులకు అనువైన ధరలకే అందజేయాలని మార్కెటింగ్ శాఖ కిలో ఉల్లి ధర రూ.23లుగా నిర్ణయించింది. రాయితీపై ఉల్లిని తిరుపతి, చిత్తూరు రైతుబజార్లలో విక్రయించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. సోమవారం నుంచి తిరుపతి రైతుబజారులో ఉల్లి విక్రయాలను ప్రారంభించనున్నారు. చిత్తూరు రైతుబజారుకు సోమవారం సెలవు కావడంతో మంగళవారం నుంచి విక్రయాలను ప్రారంభించనున్నామని మార్కెటింగ్ శాఖ ఇన్‌ఛార్జి ఏడీ ఇందుమతి తెలిపారు. ప్రస్తుతం కర్నూలు జిల్లా నుంచి 12టన్నుల మేర ఉల్లిపాయలను తిరుపతి రైతుబజారుకు తరలించామన్నారు. మరో 12 టన్నులు చిత్తూరు రైతుబజారుకు సోమవారం సాయంత్రానికి చేరతాయన్నారు. వాటిని మంగళవారం నుంచి విక్రయించనున్నామని ఆమె చెప్పారు. వినియోగదారునికి రెండు కిలోల చొప్పున అందజేయనున్నామన్నారు. ధరలు తగ్గుముఖం పట్టే వరకు ఉల్లి విక్రయాలను కొనసాగిస్తామన్నారు. వినియోగ దారులు రాయితీ ఉల్లి పాయలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

106 సంవత్సరాల చిత్తూరు జిల్లా.. 70వసంతాల స్వతంత్ర భారతావనిలో అభివృద్ధి వైపు దూసుకుపోతోంది.. ఆధ్యాత్మిక జిల్లాగా పేరుగాంచడమేకాక.. తాజాగా విద్యా, వైద్యం, పరిశోధన సంస్థలకు నిలయంగా రూపుదిద్దుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఒక్కోటిగా కొలువుదీరాయి.. ఏడుపదుల స్వతంత్ర భారతావనిలో జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో నెలకొల్పిన కేంద్ర సంస్థలతో దేశంలోనే జిల్లాకు ప్రత్యేక స్థానం దక్కింది. తాజాగా నవ్యాంధ్ర ఏర్పాటు సమయాన మరికొన్ని కేంద్రీయ సంస్థలు అందివచ్చాయి. వీటిలో కొన్ని ఏర్పాటుకాగా.. మరికొన్ని త్వరలోనే అందిరానున్నాయి.. వెరసి జిల్లా సర్వతోముఖాభివృద్ధిలో కేంద్ర సంస్థల పాత్ర గణనీయంగా మారింది.

చిత్తూరు (జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే



ఎన్ఏఆర్ఎల్..
జాతీయ వాయు మండలీయ పరిశోధన ప్రయోగశాల

జిల్లాలో తిరుపతి - చిత్తూరు ప్రధాన రహదారిలో గాదంకి వద్ద 1992లో ఏర్పాటు చేసిన ఎన్ఏఆర్ఎల్(జాతీయ వాయుమండలీయ పరిశోధన ప్రయోగశాల) పరిశోధన పరంగా తొలి అడుగు. యావత్ దేశానికే ఇదో మణిహారం. భారత అంతరిక్ష శాఖ ఆధ్వర్యంలో వాతావరణ స్థితిగతులను అధ్యయం చేయడం కోసం భారత ప్రభుత్వం ఈ సంస్థను ఏర్పాటు చేసింది. మొదట్లో మీసోస్ఫియర్, స్ట్రాటో ఆవరణం, ట్రోపో ఆవరణ అధ్యయనం (ఎంఎస్‌టీ), రాడార్ ఫెసిలిటీ(ఎన్ఎంఆర్ఎఫ్)గా ఏర్పాటు చేశారు. ఆపై దీన్ని ప్రయోగశాలగా విస్తరించారు. వాతావరణ పరిస్థితులపై పూర్తిస్థాయిలో పరిశోధనలు చేయడానికి వీలుగా 2005 సెప్టెంబరులో ఎన్ఏఆర్ఎల్ (జాతీయ వాయుమండలీయ పరిశోధన ప్రయోగశాల)గా మార్పుచేశారు. వాతావరణం, గాలి దిశ, వేగం, ఉష్ణోగ్రతలపై ఇక్కడ నిత్యం పరిశోధనలు నిర్వహిస్తుంటారు. శ్రీహరికోటలో రాకెట్ ఎగరాలంటే.. వాతావరణం అనుకూలంగా ఉంది అనే సమాచారం ఇక్కడినుంచి వెళ్తేనే అక్కడ తదనుగుణంగా ఏర్పాట్లు చేస్తారు. నిరంతరం పరిశోధనలు ఇక్కడి ప్రత్యేకత.



కలికిరి.. సైనిక సిరి

గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కలికిరిలో సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేశారు. సీబీఎస్ఈ(సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైనిక్ స్కూల్ దేశంలో 25వ స్కూల్. ఇది ఏపీలో రెండోది. రాయల సీమ జిల్లాలోని విద్యార్థులకు ఈ పాఠశాల ఎంతో ఉపయోగకరం. రెసిడెన్షియల్ తరహాలో బాలుర కోసం 2014లో ఏర్పాటైన ఈ పాఠశాలలో ప్రస్తుతం ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు 412మంది విద్యార్థులు చదువుతున్నారు. క్రమశిక్షణ, ఆటపాటలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడం, విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం ఈ పాఠశాల ప్రత్యేక. ఏటా ఆరో తరగతిలో విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తారు.



తూర్పున 'భెల్'

పారిశ్రామీకరణలో భాగంగా తూర్పున ఉదయించిన మరో 'మహారత్న' కంపెనీ భెల్. జిల్లాలోని మన్నవరం వద్ద కేంద్ర ప్రభుత్వం 2010లో ఈ ప్రతిష్ఠాత్మకంగా సంస్థకు ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఎన్‌టీపీసీ-బీహెచ్ఈఎల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ఈ ప్రాజెక్టు ద్వారా ఆరువేల మందికి ప్రత్యక్షంగా.. 30వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్పించాలన్నది లక్ష్యం. ఇప్పుడిప్పుడే పరిశ్రమలో అభివృద్ధి పనులు వేగం పుంజుకుంటున్నాయి. పవర్ జనరేషన్‌కు అవసరమైన యంత్ర పరికరాలను ఇక్కడ తయారవుతాయి.

కేంద్రీయ విద్యాలయాలు..

తిరుపతిలో ఏర్పాటుచేసిన రెండు కేంద్రీయ విద్యాలయాల్లో సుమారు మూడువేల మంది విద్యార్థులు అభ్యసిస్తున్నారు. కేంద్ర మానవవనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అధ్వర్యంలో 1980, 1987లో రెండు కేంద్రీయ విద్యాలయాలను తిరుపతిలోనే ఏర్పాటు చేశారు. జిల్లాలో నివశిస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలతో బాటు స్థానిక విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోంది. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి(సీబీఎస్ఈ) విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చింది. ఆహ్లాదకరమైన వాతావరణం, చక్కని సదుపాయాలు, నిష్ణాతులైన అధ్యాపకులు, ప్రయోగశాలలు, ఆట స్థలాలతో విద్యార్థులు అన్నిరంగాల్లో చక్కగా రాణిస్తున్నారు.



కేంద్ర బలగాల శిక్షణ.. ఐటీబీపీ

కేంద్ర బలగాలకు శిక్షణ కేంద్రంగా జిల్లాలోని కలికిరి ఐటీబీపీ(ఇండో టిబెటన్ బోర్డర్ పోలీసు) శిక్షణ కేంద్రం నిలుస్తోంది. 2010 అక్టోబరులో కేంద్ర ప్రభుత్వం ఐటీబీపీ 53వ బెటాలియన్ శిక్షణ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేసింది. 2013లో ప్రారంభమైన ఈ బెటాలియన్‌లో ప్రస్తుతం 1100 మంది శిక్షణ పొందుతున్నారు. ఐటీబీపీ రాకతో ఇక్కడే సీఆర్‌పీఎఫ్, బీఎస్ఎఫ్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. త్వరలో ఇవి పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి.



ఐఐటీ, ఐసర్, కలినరీ విశ్వవిద్యాలయం..

తిరుపతిలో ఇటీవల ఏర్పాటైన ఐఐటీ(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ), ఐఐఎస్ఈఆర్(ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్)లు 2015లో ఏర్పాటయ్యాయి. కేంద్ర మానవాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సంస్థలు విద్యారంగంలో జిల్లాను అగ్రపీఠాన నిలిపాయి. సాంకేతిక, పరిశోధనాత్మక విద్యను జిల్లాలోని విద్యార్థులకు మరింత చేరువ చేయడంలో ఈ విద్యాసంస్థలు ఎంతగానో దోహదపడ్డాయి. శాస్త్ర, పరిశోధన రంగాల్లో రాణించడానికి అవసరమైన ఆధునిక సౌకర్యాలు ఈ సంస్థలతో విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయి. రేణిగుంట వద్ద ఏర్పాటు చేసిన ఐసీఐ(ఇండియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్) పర్యాటక, ఆతిథ్య రంగానికి ఎంతో ఉపయుక్తం. ఆధ్యాత్మికంగా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతిలో కలినరీ విశ్వవిద్యాలయం ఏర్పాటు కావడం యువతకు అందివచ్చిన చక్కటి వరం. మంచి భవిష్యత్తు, ఉపాధి అవకాశాలకు నెలవైన పర్యాటక, ఆతిథ్య రంగంలో రాణించేందుకు వీలుకలుగుతుంది.




చిన్నారుల నేస్తం.. సైన్స్ సెంటర్

శ్రీనివాసుడి పాదాల చెంత ఏర్పాటు చేసిన ఆర్ఎస్‌సీ(రీజినల్ సైన్స్ సెంటర్) చిన్నారుల నేస్తంగా మారింది. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాంతీయ సైన్స్ సెంటర్‌లో ఆరు శాశ్వత ప్రదర్శనశాలలు ఉన్నాయి. విజ్ఞాన శాస్త్ర పరంగా చిన్నారులకు అవసరమైన విజ్ఞానాన్ని అందించడం, సైన్స్ పట్ల విద్యార్థుల్లో ఆసక్తి పెంచడం కోసం ప్రయోగశాలలో అనేక ప్రదర్శనలను ఏర్పాటు చేశారు. విజ్ఞానంతోపాటు వినోదం అందించ డంలో భాగంగా త్రీడీ సాంకేతికతో కూడిన ప్రదర్శనశాలను అందుబాటులోకి తెచ్చారు. 1993లో ఈ కేంద్రాన్ని జాతీయం చేశారు. అంతేకాకుండా ఇక్కడ త్వరలోనే రూ.1500కోట్లతో అత్యంత అధునాతనమైన అంతర్జాతీయ సైన్స్ మ్యూజియం ఏర్పాటుకు రంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ సలహాదారు సతీష్‌రెడ్డి సారథ్యంలో ఈ 'బ్రహ్మాండం' ఏర్పాటుకు అడుగులు వడివడిగా పడుతున్నాయి. ఇది అందుబాటులోకి వస్తే భావి పౌరులకు వైజ్ఞానిక నిధిని అందుబాటులో ఉంచినట్లే.



రక్షణ శాఖ ప్రయోగశాల..

జిల్లాలో రక్షణ శాఖ ప్రయోగశాల కొలువుదీరనుంది. శ్రీరంగరాజపురం మండలంలో సుమారు వెయ్యి ఎకరాల స్థలంలో రక్షణ శాఖకు చెందిన డీఆర్‌డీవో(డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్)కు సంబంధించిన పలు పరికరాలు, యంత్రాల తయారీ యూనిట్‌ను ఇక్కడ ఏర్పాటు చేయనున్నారు. రక్షణశాఖకు స్థలాన్ని అప్పగించేశారు కూడాను. రక్షణ శాఖలో ఉపయోగించే ఆధునిక ఆయుధాలు, మిసైల్స్ వంటి ఆధునిక ఆయుధాలపై ఇక్కడే పరిశోధనలు సైతం జరుగనున్నాయి.



తిరంగ.. యువ తరంగ

- జెండా పండుగలో
- అందరూ యువకులే
- అహోరాత్రులు శ్రమిస్తూ
- రాష్ట్ర పండుగలో భాగస్వామ్యం

పాడవోయి భారతీయుడా.. ఆడిపాడవోయి విజయగీతికా.. అంటూ అలనాటి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యువత హోరెత్తింది.. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని పారద్రోలిన శుభతరుణాన.. భరతమాత దాస్యశృంఖలాలు తెంచుకుని స్వేచ్ఛావాయువులు పీల్చుకున్న సమయాన.. అలనాటి యువతరంగం ఉత్తేజ కెరటమై ఎగసిపడింది.. స్వాతంత్ర్య పోరాటం మొదలుకుని.. సముపార్జన వరకు మేముసైతం అంటూ ముందుకు అడుగిడింది.. తాజాగా ఏడుకొండల చెంత అంగరంగ వైభవంగా నిర్వహించనున్న నేటి ఏడుపదుల పండుగలోనూ యువకిశోరాలు మేము సైతం అంటూ ముందంజలో నిలిచి అహోరాత్రులు శ్రమిస్తున్నాయి.. ఈ ఊరు మనది.. ఈ పంద్రాగస్టు మనందరిది.. అంటూ విజయదరహాసంతో కదిలారా యువఅధికారులు.. రాష్ట్రంలో రాజధాని అమరావతి మినహా మరెక్కడా ఇంతమంది సివిల్ సర్వీసెస్ అధికారులు ఉన్న చిత్తూరు జిల్లా తిరుపతి వేదికగా మరో రెండ్రోజుల్లో కన్నులపండువగా నిర్వహించనున్న జెండా పండుగలో ఆ యువ ఐఏఎస్.. ఐపీఎస్‌లు మమేకమయ్యారు.. త్రివర్ణపతాకాన్ని వినువీధుల కనులపండువగా రెపరెపలాడించేందుకు తమవంతుగా రంగంలోకి దిగి శ్రమిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ వేడుకల బాధ్యత తమకెంతో గర్వకారణమని.. తద్వారా తిరుపతి నగర ఖ్యాతిని మరింత ఇనుమడింపజేస్తామని చెబుతున్న యువ అధికారుల మనోగతం వారి మాటల్లోనే.. **ఈనాడు-తిరుపతి**



అవకాశాన్ని అందిపుచ్చుకుంటాం

రాష్ట్ర స్థాయి వేడుకల నిర్వహణలో పాలుపంచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని రానున్న రోజుల్లో నగరాన్ని మరింత సుందరంగా తీర్చిదిదేందుకు తగిన చర్యలు చేపడతాం. ఇప్పటికే నగరానికి స్వచ్ఛ అవార్డు వచ్చింది. ఉన్న వనరులతో నగరాన్ని అందంగా తీర్చిదిద్దుతున్నాం. అయితే ఇప్పుడు మరింత మెరుగ్గా నగరాన్ని తయారు చేసి ఎక్కువ నిధులు రాబట్టేందుకు తగిన ప్రయత్నాలు చేస్తాం. తిరుపతికి సుమారు రూ.67 కోట్ల మేర వివిధ పథకాలు, కార్యక్రమాల కింద నిధులు రావాల్సి ఉంది. ఇప్పుడు పరిశుభ్రంగా తీర్చిదిద్దడం ద్వారా మరిన్ని నిధులు తెచ్చేందుకు కృషిచేస్తున్నాం. అధికార యంత్రాంగం మొత్తం సమన్వయంతో పనిచేస్తూ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేస్తున్నాం.

-హరికిరణ్, కమిషనర్, తిరుపతి నగరపాలక సంస్థ.

సద్వినియోగం చేసుకున్నాం

కొన్ని సందర్భాల్లో అనుకోకుండా అవకాశాలు వస్తుంటాయి. అలాంటిదే ఈ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణ. దీన్ని అందిపుచ్చుకుని వేడుకలను కన్నులపండువగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నాం. ఇది నిజంగా తమకెంతో గర్వకారణం. అందరి సమష్టి సహకారంతో జెండా పండుగను విజయవంతం చేస్తాం. గ్యాలరీల్లోని వీక్షకులు సహా విచ్చేసే ప్రముఖులు.. తిరునగరవాసులు ఆయా కార్యక్రమాలను తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లా యంత్రాంగం యావత్తూ ఇక్కడే ఉండి పర్యవేక్షించి ఈ బృహత్కార్యంలో భాగస్వాములు కావడం అందరి అదృష్టం.

- పి.ఎస్.ప్రద్యుమ్న, జిల్లా కలెక్టర్

నేర్చుకునేందుకు చక్కని అవకాశం

రాష్ట్రస్థాయి వేడుకలను ఎలా నిర్వహించాలనేది నేర్చుకునేందుకు ప్రస్తుత వేడుకలు ఓ చక్కని అవకాశం. ప్రాథమిక స్థాయిలోనే ఇలాంటి పెద్ద కార్యక్రమాలను నిర్వహించే అవకాశం రావడం ఆనందంగా ఉంది. అంతేకాకుండా.. బాధ్యత మరింత పెరిగింది. తద్వారా భవిష్యతులో మరిన్ని పెద్ద కార్యక్రమాలను ఎంతో సులువుగా నిర్వహిస్తామనే నమ్మకం ఏర్పడింది. అందరూ వేడుకలను తిలకించి ఆనందంగా తిరిగి వెళ్లే విధంగా కార్యక్రమాలను రూపొందించాం. ఈ వేడుకలను నిర్వహించడం మంచి అనుభూతి ఇస్తుంది.

- నిషాంత్ కుమార్, సబ్‌కలెక్టర్, తిరుపతి

నిజంగా ఓ సవాల్

తిరుపతి వేదికగా ఈ వేడుకల నిర్వహణ మాకో సవాల్. ఎక్కడా ఏ చిన్న సంఘటనా చోటుచేసుకోకుండా సమన్వయంతో.. పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాం. ప్రతి క్షణం పోలీసులకు ఒక పరీక్ష. చిన్న విషయాన్ని తీక్షణంగా చూడాల్సి ఉంటుంది. చిత్తూరు జిల్లాలోని పోలీస్ సిబ్బందితోనే పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నాం. ఉన్నతాధికారుల సలహాలు, సూచనలకు అనుగుణంగా భద్రత పరంగా తగిన ఏర్పాట్లు చేస్తున్నాం. ముఖ్యమంత్రితోపాటు పలువురు వీఐపీలు రానున్నందున భద్రత లోపాలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నాం. ఈ వేడుకల్లో పాలుపంచుకోవడం నిజంగా ఎంతో ఆనందంగా ఉంది.

- అభిషేక్ మహంతి, తిరుపతి అర్బన్ ఎస్పీ

ఇది మంచి అనుభవం

శిక్షణ సమయంలోనే ఇంత పెద్ద వేడుకల నిర్వహణలో భాగస్వామిని కావడం మరువలేని విషయం. వేడుకల నిర్వహణకు ఏఏ శాఖలు పనిచేస్తాయి, ఎక్కడెక్కడ అప్రమత్తంగా వ్యవహరించాలి.. ఎలాంటి ప్రణాళికతో ముందుకుసాగాలి అనేది తెలుసుకునే అవకాశం లభించింది. ఈ అనుభవం రానున్న రోజుల్లో ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ఇలాంటి మహత్తర అవకాశం వస్తుందనేది అసలు ఊహించనేలేదు.

- కీర్తి, శిక్షణ కలెక్టర్

జీవితంలో గొప్ప అవకాశం

ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామిని కావడం జీవితంలో గొప్ప అవకాశం. ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది గర్వించదగ్గ అంశం. ఎవరికీ ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. గత అయిదు రోజులుగా జిల్లా అధికార యంత్రాంగం మొత్తం తీవ్రంగా శ్రమిస్తోంది. ఏ సమయంలో ఏం చేయాలనే అంశంపై ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్తున్నాం. తద్వారా భవిష్యత్తులో ఏ కార్యక్రమ నిర్వహణకైనా ఇది మంచి అనుభవంగా ఉపయోగపడుతుంది.

- గిరీషా, జిల్లా సంయుక్త కలెక్టర్






'వంద'నం.. జాతీయకేతనం!



రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాంగణంలో ఏఏఐ ఏర్పాటు చేసిన 100 అడుగుల ఎత్తులోని జాతీయ జెండా మన దేశభక్తికి ప్రతీకలా ఉంది. మన రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ తరువాత రేణిగుంట విమానాశ్రయం వద్దే ఇంత భారీ జెండాను ఏర్పాటు చేయడం విశేషం. 30 అడుగుల వెడల్పు 20 అడుగుల పొడవున్న ఈ జెండా ఎంతటి బలమైన గాలులలైనా తట్టుకునేలా ప్రత్యేకంగా రూపొందించారు. స్తంభాన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో తయారు చేశారు. ఈ పతాకం రాత్రుల్లో సైతం చక్కగా కనిపించేందుకు భారీ విద్యుత్తుదీపాలు ఏర్పాటు చేశారు.- న్యూస్‌టుడే, రేణిగుంట

మువ్వన్నెల మురిసిన కోవెల..



రేణిగుంట బస్టాండ్ సమీపంలో మహాత్మా గాంధీ విగ్రహ మండపం కొలువు తీరింది. దీనికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. 1931వ సంవత్సరంలో ఉప్పు సత్యాగ్రహంలో భాగంగా గాంధీజీ రేణిగుంటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు ఘనస్వాగతం లభించింది. అనంతరం ఆయన ఇక్కడ ప్రజలతో పలు అంశాలపై మాట్లాడారు. ప్రస్తుత మండపం వద్ద బాపూజీ కూర్చొని ప్రజలతో ముచ్చటించారు. ఈ సంఘటనకు గుర్తుగా మండపం, విగ్రహాన్ని ఇక్కడి ప్రజలు, వ్యాపారులు చందాలు వేసుకుని 1949 సంవత్సరం డిసెంబర్ 30న నిర్మించారు. చెంగారెడ్డిపల్లెకు చెందిన అరిశెట్టి గురవయ్యనాయుడు ఈ మండప నిర్మాణంలో మేస్త్రీగా వ్యవహరించారు.

- న్యూస్‌టుడే, రేణిగుంట

వెలుగుల వేడుక..

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తిరుపతిలో నిర్వహించనున్న స్వాతంత్ర్య వేడుకలను వీక్షించే వీలుగా నగరంలోని పలు ప్రాంతాల్లో భారీ ఎల్ఈడీ తెరలను ఏర్పాటుచేశారు. తారకరామ మైదానంలో ప్రత్యక్షంగా వీక్షించలేని వారి కోసం పలు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటుచేసి కార్యక్రమాలను ప్రసారం చేయనున్నారు. ఆర్టీసీ బస్టాండు, రైల్వే స్టేషన్ తదితరచోట్ల ఇవి అందుబాటులోకి వచ్చాయి. ఆదివారం ఉదయం నుంచే దేశభక్తి గీతాలు, అమరవీరులు, స్వాతంత్ర్య సమర సన్నివేశాలను ప్రసారం చేస్తున్నారు.

- తిరుపతి(తితిదే), న్యూస్‌టుడే



శిక్షణ సాగక.. నిరీక్షణ



ట్రాక్‌పై ట్రాక్టర్

☛ ట్విట్టర్‌లో రైల్వే ఉన్నతాధికారులకు ప్రయాణికుడి ఫిర్యాదు

☛ పరుగులు తీసిన అధికారులు ☛ డీఆర్ఎం ఆకస్మిక తనిఖీలు

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: తిరుపతి రైల్వేస్టేషన్‌లో ట్రాక్‌పై ట్రాక్టర్ ఉండగా.. మరో వైపు తిరుపతి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ షటింగ్ చేస్తున్న దృశాన్ని ఆదివారం ఓ ప్రయాణికుడు రైల్వే ఉన్నతాధికారులకు ట్విట్టర్, వాట్సాప్‌లో ఫిర్యాదు చేశారు. దాంతో రైల్వే ఉన్నతాధికారులు డీఆర్ఎం వి.పి.సింగ్‌ను ఆదేశించినట్లు సమాచారం. ఆయన వెంటనే కారులో తిరుపతికి చేరుకుని అధికారుల పనితీరును తప్పుపట్టారు. నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తే ఎలా అంటూ చివాట్లు పెట్టారు. ఆరో నంబర్ ప్లాట్‌ఫాం పనులు జరుగుతున్నాయి. తొలగించిన శిథిలాలను తీసుకెళ్లడానికి 5వ నంబర్ ప్లాట్‌ఫాం వద్దకు ట్రాక్టర్ వచ్చింది. సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఒక వైపు యార్డు నుంచి రాయలసీమను ప్లాట్‌ఫాంపైకి వస్తుండగా మరో వైపు పట్టాలకు మధ్యలో ట్రాక్టర్ వెళడాన్ని గుర్తించిన ప్రయాణికుడు ప్రమాదకర పరిస్థితిని రైల్వే ఉన్నతాధికారులకు ట్విట్టర్‌లో తెలిపారు. దీంతో డీఆర్ఎం రాత్రి 7 గంటలకు తిరుపతికి చేరుకుని ఆకస్మికంగా తనిఖీలు చేశారు. తనిఖీలలో రైల్వే అధికారులు వెంకటేశ్వర్లు, నాగార్జునరావు, నాగిరెడ్డి, రామ్మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి రైల్వేస్టేషన్‌లో డీఆర్ఎం తనిఖీలు

15న నగరంలో ట్రాఫిక్ మళ్లింపు

వాహనాల పార్కింగ్ ప్రదేశాల ఏర్పాటు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి నగరంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు ట్రాఫిక్ డీఎస్పీ కె.సుకుమారి తెలిపారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు వివిధ మార్గాల్లో వెళ్లేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అధికారులు, ప్రజాప్రతినిధుల వాహనాలకు పార్కింగ్ ప్రదేశాలు కేటాయించినట్లు వెల్లడించారు.

ఆర్టీసీ బస్సులు

➡ తిరుపతి నగరానికి చిత్తూరు, బెంగళూరు, అనంతపురం, మదనపల్లె నుంచి వచ్చి వెళ్లే బస్సులు తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ నుంచి పూర్ణకుంభం కూడలి మీదుగా రామానుజ కూడలి, శంకరంబాడి కూడలి, మార్కెట్ యార్డ్ మీదుగా 200 బైపాస్ రోడ్డులోకి అనుమతిస్తారు.

➡ తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ నుంచి తిరుమలకు వెళ్లివచ్చే బస్సులను పూర్ణ కుంభం కూడలి మీదుగా, టీఎంఆర్ కూడలి, లీలామహల్, నంది కూడలి, గరుడా కూడలి మీదుగా నడుపుతారు.

వాహనాల మళ్లింపు

➡ చంద్రగిరి వైపు నుంచి తిరుపతి వచ్చే వాహనాలు అన్ని తుమ్మలగుంట, ఉప్పరపల్లి క్రాస్, వైకుంఠపురం ఆర్చ్, ఎం.ఆర్.పల్లి పోలీస్‌స్టేషన్ కూడలి, అన్నమయ్య కూడలి మీదుగా అనుమతిస్తారు.

➡ తిరుపతి నుంచి చంద్రగిరి వైపు వెళ్లు వాహనాలు బాలాజీకాలనీ, వెంగమాంబ కూడలి, రాళ్లపల్లి కూడలి, వైకుంఠపురం క్రాస్, ఉప్పరపల్లి క్రాస్, తుమ్మలగుంట, చాముండేశ్వరి గుడి మీదుగా నడుపుతారు.

పార్కింగ్ ప్రదేశాలు

తారకరామ స్టేడియంలో జరిగే ఆగస్టు 15 వేడుకలకు హాజరయ్యే వాహనదారులకు పార్కింగ్ ప్రదేశాలు ఇలా..

➡ ఏఏ, ఏ1, బి1 పాసులు కలిగిన ప్రముఖుల వాహనాలకు ఈద్గా మైదానంలో పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు.

➡ ప్రముఖులతోపాటు వచ్చే పైలెట్, ఎస్కార్ట్, ఇతర వాహనాలకు ప్రకాశం భవనం ముందు ఉన్న నెహ్రూప్లాజా గ్రౌండ్‌లోకి అనుమతిస్తారు.

➡ ఏ2, బీ2 పాసులు కలిగిన వారి వాహనాలకు ఎస్వీయూ క్యాంపస్ స్కూల్‌లో పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు.

➡ జనరల్ పాస్ కలిగిన వాహనదారులకు ఎస్వీ ఆర్ట్స్ కళాశాల మైదానంలోకి అనుమతిస్తారు.

➡ నగరం నుంచి వచ్చే జనరల్ పాస్ కలిగిన వారికి ఎస్వీ హైస్కూల్‌లో పార్కింగ్‌ను ఏర్పాటు చేశారు.

➡ చంద్రగిరి వైపు నుంచి వచ్చే అన్ని వాహనాలకు ఎస్వీయూ జూబ్లీ ఆర్చ్ నుంచి ఎస్వీ ఏబ్లాక్, బిబ్లాక్, హెచ్‌బ్లాక్ మైదానంలో పార్కింగ్ వసతి కల్పించారు.

➡ ప్రభుత్వ వాహనాల్లో అధికారులు దిగిన వెంటనే ఎస్వీ జూనియర్ కళాశాల మైదానంలో పార్కింగ్ చేసేలా వసతులు కల్పించారు.

➡ ప్రెస్‌పాస్‌లు కలిగిన విలేకరులు చాముండేశ్వరి ఆలయం వైపు నుంచి ఎస్వీయూ జూబ్లీ ఆర్చ్ మీదుగా ఎస్వీ యూనివర్సిటీ 2వ గేటు ద్వారా ఈద్గా మైదానంలో వారికి కేటాయించిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవాలని ట్రాఫిక్ డీఎస్పీ తెలిపారు.



తమిళనాడు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఇందిరాబెనర్జీకి వీడ్కోలు పలుకుతున్న ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు



మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశోక్‌వర్మకు తీర్థ ప్రసాదాలను అందజేస్తున్న ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యనాయుడు

వాయులింగేశ్వరున్ని దర్శించుకున్న న్యాయమూర్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇందిరా బెనర్జీ ఆదివారం ముక్కంటి దర్శనార్థం వచ్చారు. ఆమెకు ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యానాయుడు, ఈవో భ్రమరాంబ దగ్గరుండి స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనానంతరం ఆలయం తరపున స్వామి, అమ్మవార్ల తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక న్యాయమూర్తి శ్రీకాంత్‌తో పాటు ఆలయ ధర్మకర్తల మండలి సభ్యుడు చెత్తమనాయుడు, ఆలయ ఏఈవో మోహన్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

☛ మధ్యప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అశోక్‌వర్మ ఆదివారం వాయులింగేశ్వరుని దర్శనార్థం వచ్చారు. వీరికి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు గురవయ్యానాయుడు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజాది కార్యక్రమాలు చేయించారు. దర్శనార్థం వచ్చిన వీరికి ఆలయం తరపున తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పలువురు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: స్పెషల్ ఆరాధన శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ద్వారకలోని శ్రీకృష్ణ ఆలయ విశేషాలు, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ ప్రత్యేక ప్రవచనం 'శ్రీకృష్ణ శరణంమమ', 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: స్పెషల్ శుభమస్తు: అనుకున్నపనులు జయప్రదం కావాలంటే శ్రీకృష్ణుడిని ఎలా పూజించాలి...? బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, గాయత్రి).

మధ్యాహ్నం

12-00: స్పెషల్ అభి'రుచి': ఘుమఘుమలు 'గసగసాలరైస్', మీచేతివంట 'మూంగ్‌దాల్ కోఫ్తాకర్రీ', 'కొబ్బరి పెసరపొంగలి', జస్ట్ ఎమినిట్ 'పల్లీపోహ' తయారు చేసే విధానం. ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: స్టార్ మహిళ (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00:వసంతం(డైలీ సీరియల్), 04-30: ఢీ 10 (సుప్రీండాన్స్‌షో) (రిపీట్), 06-00: శ్రీభాగవతం (భక్తిరసాత్మక దృశ్యకావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్).

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతి చినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్‌తో.., 10-30: సినీవారం: (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00జబర్దస్త్ రిమిక్స్
01:00 మైకేల్ మదన్ కామరాజు రిపీట్
01:15 ది బ్రేకప్ కన్సల్టెంట్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యో రామ రిపీట్
03:30 హంగామా రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 ఈ-జంక్షన్
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 తారక్ మామా అయ్యో రామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా.ఈటీవీ – (ఉ.6:30, 11:00, మ. 3:30, సా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 03:00, సా. 4:00, రా. 9:00)
★ ఆయుష్ (ఉ. 9:30)
★ లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ (ఉ. 10:00)
★ అందరికి ఆరోగ్యం (ఉ.10:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ - (మ. 1:30)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (మ. 2:30, రా. 9:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: ముద్దమందారం (ప్రదీప్, పూర్ణిమ), 10-00: మార్నింగ్ షో: గోవుల గోపన్న (ఏఎన్నార్), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: శ్రీవారికి ప్రేమలేఖ (నరేశ్, పూర్ణిమ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: అనుబంధం (ఏఎన్నార్, సుజాత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: శ్రీకృష్ణావతారం (ఎన్టీఆర్), 10-00: సెకండ్‌షో: అమాయకుడు కాదు అసాధ్యుడు (కృష్ణ).

ఈటీవీ అభిరుచి

కృష్ణాష్టమి స్పెషల్

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోవా ఉండల పాయసం & చుక్కకూర పెరుగు వడలు, ఉ.6.30: టేస్ట్ ఆఫ్ ఇండియా - తిల్ గుల్ వాడి & మటర్ కారాంజీ, ఉ.7.00: వావ్ ఏమి రుచి – టమోట సాస్ & ఇటాలియన్ పాస్తా, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అంజీర్ కొబ్బరి బర్ఫీ & పప్పు చెక్కలు, ఉ.9.30: మమ్మీస్ కిచెన్ – రాగి లడ్డులు, ఉ.9.45: ప్రముఖ గేయ రచయిత రఘు కుంచె తో "చట్‌పట్" – జామకాయ పచ్చడి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – బ్రౌన్ రైస్ కిరాన్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ – రాగి కుడుములు, ఉ.11.30, రా.8:00: బాబాయ్ హోటల్ - వెన్న ఉండలు & శ్రీ ఖండ్, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - అంజీర్ ఆల్మండ్ కి కట్లీ, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – అటుకుల ప్రసాదం విత్ జబర్దస్త్ ఆర్టిస్ట్ నిహాంత్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - ధనియ బర్ఫీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అరికెల పాయసం, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్కివర్స్ స్పెషల్) – చికెన్ పెప్పర్ స్కివర్స్ & ఫ్లావర్డ్ యోగర్ట్ అసోర్టెడ్ వెజిటబుల్స్, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) ఓట్స్ పాయసం, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – ట్రెస్ లిచి, మ.2.15, రా.10.30: చెఫ్స్ స్పెషల్ – మెంతి పులిహోర, మ.2.30: చోటా షెఫ్ – స్వీట్ పోహా, మ.3.15: ఈవారం – మిక్డ్స్ రవ్వ కిచిడి, సా.5.15: స్నాక్స్ – చిట్టి ఆవడలు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతీ!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ కృష్ణాలయం, ఉడిపి, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 14-08-2017

SVBC TTD — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం - నిత్య పూజలివిగో, 07-00 విష్ణు సహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారిసేవలు (తోమాలసేవ), 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - శివుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 గోపాలుడే గోవిందుడు, 03-30 విష్ణుపురాణం, **సాయంత్రం:** 04-30 శ్రీమహాలక్ష్మి వైశిష్ట్యం - మైలవరపు శ్రీనివాసరావు, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + శివపంచాక్షరి + లింగాష్టకం, 08-00 భక్తిచైతన్యం, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 శ్రీకృష్ణ ఆలయ వైభవం, 09-30 శ్రీ కృష్ణతత్వం - శ్రీసామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీకృష్ణ జయంతి - వద్దిపర్తి.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీశివసహస్రం, 06-30 నమకంచమకం, 07-00 అర్చన, 07-30 శ్రావణసోమవార వైభవం (లైవ్), 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీవైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శివస్తోత్రం, 05-30 శ్రీశివసహస్రం, 06-00 నమకంచమకం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృతకలశం, 08-00 భజరే నందబాలం, 08-30 హరే రామ.. హరే కృష్ణ, 09-00 శ్రీకృష్ణతత్వం, 09-30 ద్వారక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — **ఉదయం:** 07-30 ఓంకారం, 08-00 సినిమా: తడాఖా, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్‌రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బాబు బంగారం.

మా — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు, 08-30 ఫన్‌టైమ్, 09-00 సినిమా: చూడాలని ఉంది, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్‌బాస్ రిపీట్, **సాయంత్రం:** 04-00 బిగ్‌బాస్ రిపీట్, 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్‌బాస్, 10-30 బిగ్‌బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మేజర్ చంద్రకాంత్, **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావు (రిపీట్) 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: శౌర్యం, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వునాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు. 10-00 సినిమా: పటాస్.

HBO SIMPLY THE BEST. — **ఉదయం:** 06-00 ఎనీగివెన్ సన్‌డే, 08-22 ఎంపైర్ ఆఫ్ ది సన్, 11-04 10000 బీసీ, 12-59 విస్కీ ట్యాంగో ఫాక్స్‌ట్రాట్, **మధ్యాహ్నం:** 12-14 గెట్ స్మార్ట్, 02-47 కుంగ్ పూ పాండా, **సాయంత్రం:** 04-21 13 అవర్స్, **రాత్రి:** 09-00 మిషన్ ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 11-22 షావొలిన్ సాకర్.



కవాతులో మాజీ సైనికులు



మువ్వన్నెల జెండాకు వందనం



పరేడ్‌లో భాగంగా ఎన్‌సీసీ, మాజీ సైనికులు, పోలీసుల వందనం

జెండా పండుగ.. మైదానమంతా వేడుక

❖ పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు పూర్తి
❖ వర్షం.. అనంతరం కవాతు.. సాహస కృత్యాలు
❖ ఆగస్టు 15న సీఎం చేతుల మీదుగా 74 మంది పోలీసులకు మెడల్స్

రిహార్సల్‌లో భాగంగా ఆదివారం సాయంత్రం జెండా ఎగురవేసిన దృశ్యం





డ్రమ్ము వాయిస్తున్న విద్యార్థిని

నగరంలో మొదటిసారిగా రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న పంద్రాగస్టు వేడుకలకు పోలీసుశాఖ సన్నాహాలను ఆదివారం దాదాపుగా పూర్తి చేసింది. గత రెండు రోజులుగా నగరంలో కురుస్తున్న వర్షాలు కొంత ఇబ్బంది కలిగిస్తున్నా.. వేడుకలను విజయవంతం చేసేందుకు పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. స్థానిక తారకరామ స్టేడియంలో ఏపీఎస్పీ ఐజీ మీనా, అనంతపురం రేంజీ డీఐజీ ప్రభాకర రావు, ఎస్పీ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో పోలీసు శాఖ ఏర్పాట్లను వేగవంతం చేసింది. కవాతుకు సంబంధించిన రిహార్సల్‌ను కొనసాగించారు. జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న స్టేడియంలో ఉంటూ అన్ని విభాగాలను సమన్వయం చేస్తున్నారు. స్టేడియంలో కవాతులో భాగంగా గౌరవ వందనం స్వీకరణ.. సాహస కృత్యాల ప్రదర్శన వేదిక వద్ద పనిచేసేవారిలో ఉత్సాహాన్ని నింపుతోంది. పోలీస్‌బ్యాండ్ వాయిద్య బృందంతోపాటు... అగ్నిమాపకశాఖ విన్యాసాల రిహార్సల్‌ను సిబ్బంది నిర్వహించారు. ఆగస్టు 15న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్రంలోని 74 మంది పోలీసులకు పోలీస్‌మెడల్స్‌ను, 20 మంది ప్రభుత్వ అధికారులకు ప్రశంసాపత్రాలను అందించనున్నారు. వేడుకల్లో ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొననున్న నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. పాసులు లేనిదే లోకిని ఎవరిని అనుమతించరాదని పోలీసు శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు.

- న్యూస్‌టుడే, తిరుపతి(నేరవిభాగం)

చిత్రాలు.. హరిగంగాధర్



పరేడ్‌ను సెల్‌ఫోన్‌లో బంధిస్తున్న యువతులు



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రద్యుమ్న, రాయలసీమ డీఐజీ ప్రభాకరరావు

ప్రగతి రథం.. పయన పథం

❖ నాలుగుకిమీ మేర శకటాల ప్రదర్శన
❖ నగరవాసికి చక్కటి అనుభూతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే

అభివృద్ధి రథం తిరువీధుల్లో అడుగిడనుంది.. కనివినీఎరుగని రీతిన ప్రగతి రథాలు చక్కగా రూపుదిద్దుకుంటున్నాయి.. యావత్ నవ్యాంధ్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా ఆయా శకటాలను తీర్చిదిద్దుతున్నారు.. తెలుగువారి సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ.. రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని.. అందుకు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ ఆయా శకటాలు శరవేగంగా రూపుదిద్దుకుంటున్నాయి.. తిరుపతి వేదికగా స్వాతంత్ర్య వేడుకలను కన్నులపండువగా.. అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అధికార యంత్రాగం పెద్దఎత్తున ఏర్పాట్లు చేసిన సంగతి విదితమే. వేడుకల్లో ప్రధాన భూమిక పోషించే శకటాలను గతంలో ఎన్నడూలేని విధంగా ఈ ఏడాది తిరుపతి నగర వీధుల్లో విహరింపజేయాలని అధికార యంత్రాంగం నిర్ణయించింది. తద్వారా తిరుపతికి తరలివచ్చే శ్రీవారి భక్తులు, యాత్రిలకులకు కనువిందు చేయడంతోబాటు.. తిరుప్రజలకు చక్కటి మధురానుభూతిని కల్పించాలన్నదే ప్రధానోద్దేశం. ఈ మేరకు ఆయా శకటాలు ఇప్పటికే దాదాపుగా పూర్తికావచ్చాయి. వేడుకలు నిర్వహించే తారకరామా స్టేడియంలో ముందుగా సదరు శకటాలతో ప్రదర్శన ఉంటుంది. ఆపై వాటిని అక్కడినుంచి నగరవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్తారు. సుమారు నాలుగు కిలోమీటర్ల మేర సాగే ఈ ప్రదర్శన ఆద్యంతం ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేశారు. ఆయా శకటాల్లో రాష్ట్ర ప్రగతి ప్రతిబింబిస్తుంది. దాదాపు రెండుగంటలకు పైగా ఈ ప్రదర్శన సాగనుంది. ఇందుకోసం ఏర్పాట్లు అదరహో అనేలా సాగుతున్నాయి. ఆయా శకటాలను నగరంలో ప్రదర్శించడం ద్వారా అందరికీ చక్కటి అనుభూతిని కల్పించాలని జిల్లా పాలనాధికారి పీఎస్ ప్రద్యుమ్న ప్రత్యేక దృష్టిసారించారు. ఆయనే స్వయంగా దగ్గరుండి ఒకటికి రెండుసార్లు దీనిపై ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ఆపై రెవెన్యూ, పోలీసుశాఖల సంయుక్త సహకారంతో రూట్‌మ్యాప్ సిద్ధం చేశారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రగతిరథ యాత్ర సజావుగా సాగేలా చూడాలని ఆయన ఇప్పటికే సంబంధిత శాఖలకు దిశానిర్దేశం చేశారు. మొత్తం మీద ఆయా శకటాలు నగరవాసులకు కనువిందు చేయనున్నాయి.

ఇదీ రూట్‌మ్యాప్..

- తారకరామా మైదానంలో ఉదయం 11గంటలకు స్వాతంత్ర్య వేడుకలు పూర్తవుతాయి. అనంతరం శకటాల యాత్ర ఆరంభమవుతుంది.
- మైదానం నుంచి ఆయా శకటాలు ఆర్ట్స్ కళాశాల.. బాలాజీ కాలనీ కూడలి.. ఎన్టీఆర్ కూడలి మీదుగా ప్రకాశం మార్గంలోకి ప్రవేశిస్తాయి.
- అక్కడినుంచి నేరుగా గాంధీ రోడ్డు, నాలుగుకాళ్ల మండపం వరకు చేరుకుంటాయి. అక్కడినుంచి తిలక్ రోడ్డు మీదుగా నగరపాలక సంస్థ కూడలికి వస్తాయి.
- ఆపై నగరపాలక కూడలి నుంచి ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ మీదుగా తుడా ఇందిరామైదానం వరకు చేరుకుంటాయి.



ముస్తాబైన తితిదే శకటం



బారులు తీరిన శకటాలు

నిఘా నీడలో నగరం

పంద్రాగస్టుకు పటిష్ఠ భద్రత

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: నగరంలో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవానికి భద్రతా ఏర్పాట్లను పోలీసు శాఖ చేపట్టింది. ప్రధానంగా వేడుకలు జరిగే ఎస్వీయూ తారకరామ మైదానంతో పాటు నగరాన్ని నిఘా నీడలోకి తీసుకున్నారు. ఏపీఎస్పీ ఐజీ మీనాతోపాటు అనంతపురం రేంజీ డీఐజీ ప్రభాకరావు, అర్బన్ జిల్లా ఎస్పీ అభిషేక్ మహంతి ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లను చేపట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడతోపాటు రాష్ట్ర ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో భారీ భద్రతా చర్యలు తీసుకున్నారు. భద్రతా విధుల్లో నలుగురు అదనపు ఎస్పీలు, పది మంది డీఎస్పీలు, 65 మంది ఎస్ఐలు, 250 మంది ఆర్మ్‌డ్ సిబ్బంది, 250 ప్రత్యేక బలగాలతో పాటు అర్బన్ జిల్లా నుంచి 1200 మంది పోలీసు సిబ్బందితో ఏర్పాట్లను చేపట్టారు. వీటితోపాటు స్టేడియంతోపాటు.. వేడుకలకు హాజరయ్యే నాయకులు, ప్రతినిధుల పార్కింగ్ ప్రదేశాల్లో భద్రతా పర్యవేక్షణకు దాదాపు 25 సీసీ కెమెరాలను ఏర్పాటుచేశారు. వీటిని నగరంలోని ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న సీసీ కెమెరా నిఘా నియంత్రణ కేంద్రంకు అనుసంధానించడంతోపాటు స్టేడియంలో నెట్‌బేసేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా పర్యవేక్షిస్తారు. నగరం వెలుపల ఔట్‌పోస్ట్‌ల ఏర్పాటుతో పాటు.. నగరంలోని హోటల్స్, లాడ్జీల్లో నాకాబందీ నిర్వహించడం, వాహనాల తనిఖీ చేపట్టడంతో పాటు బాంబ్‌స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌తో వేదిక వద్ద, ప్రధాన రహదారుల్లో తనిఖీలు చేపడుతున్నారు.





ఆధునిక కాలంలో సార్వభౌమ దేశాలన్నింటిలోనూ కేంద్ర బ్యాంక్‌ను ఒక ముఖ్య ద్రవ్య సంస్థగా భావిస్తున్నారు. ఆ దేశాల్లో జరిగే అన్ని బ్యాంకింగ్ కార్యకలాపాలను అది నియంత్రిస్తుంది. దేశ ఆర్థిక విధానాలను అమలు పరచడంలో కేంద్ర బ్యాంకు ప్రముఖ పాత్ర వహిస్తుంది. మన దేశంలో స్వాతంత్ర్యానంతరం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధిని త్వరితగతిన సాధించడానికి ప్రభుత్వ స్వాధీనంలో ఉండే కేంద్ర బ్యాంక్ అవసరమని భావించి, ఆర్‌బీఐని ఏర్పాటు చేశారు.

ప్రతిభ

అంతిమ రుణదాత ఎవరు...?

జనరల్ స్టడీస్
ఇండియన్ ఎకానమీ

భారత రిజర్వ్ బ్యాంక్, ద్రవ్య విధానం

ఆర్థిక వ్యవస్థ ఉత్పాదక రంగంలో అవసరమైన పెట్టుబడులను పొదుపు ద్వారా సమీకరించడంలో బ్యాంకులు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలోని వివిధ రంగాలకు అవసరమైన పెట్టుబడులను అందించడానికి వాణిజ్య బ్యాంకులు పరపతిని సృష్టిస్తున్నాయి. ఈ ప్రక్రియలో అప్పుడప్పుడు వ్యాపార కార్యకలాపాల్లో వచ్చే ఒడిదొడుకుల ఫలితంగా వ్యాపార చక్రాలు ఏర్పడతాయి. ద్రవ్యోల్బణం, నిరుద్యోగ సమస్యలు కూడా తలెత్తుతాయి. ధరల స్థాయిల్లోని ఒడిదొడుకులను అదుపులో పెట్టడానికి పరపతి, ద్రవ్య పరిమాణాలను నియంత్రించడం అవసరం. కాగితపు ద్రవ్యం, దాని మార్పిడి రేటును స్థిరీకరించడం కూడా అవసరం. తద్వారా మొత్తం బ్యాంకింగ్ వ్యవస్థ, ద్రవ్య వ్యవస్థ చివరికి ఆర్థికాభివృద్ధికి దారితీయాలి. దీన్ని సాధించడానికి, బ్యాంకింగ్ వ్యవస్థను నియంత్రించడానికి అధికారం కలిగి ఉన్న అత్యున్నత సంస్థ అవసరం. భారతదేశంలో భారత రిజర్వ్ బ్యాంక్ అనే కేంద్ర బ్యాంకు ఈ కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

పుట్టు పూర్వోత్తరాలు

మొట్టమొదటి కేంద్ర బ్యాంక్ 1656 లో స్వీడన్ రిక్స్ బ్యాంకు స్థాపనతో మొదలైనా, కేంద్ర బ్యాంక్ అనే భావన ఈ మధ్యకాలంలో బాగా ప్రసిద్ధి చెందింది. 1694 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌ను అనుసరించి 19 వ శతాబ్దంలో యూరప్‌లో మరెన్నో కేంద్ర బ్యాంకులు పుట్టుకొచ్చాయి.

1800 లో స్థాపించిన 'బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్' దేశ ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని కార్యకలాపాలను నిర్వహించింది. బ్యాంక్ ఆఫ్ నెదర్లాండ్స్‌ను 1814 లో, 'బ్యాంక్ ఆఫ్ రష్యా'ను 1860 లో ఏర్పాటు చేశారు. దేశీయ ద్రవ్య పద్ధతిని క్రమపరచడానికి 1882 లో 'బ్యాంక్ ఆఫ్ జపాన్'ను స్థాపించారు. 'ఇటలీ సెంట్రల్ బ్యాంకు' 1893 లో ఏర్పడగా, స్విస్ జాతీయ బ్యాంకు 1907 లో స్థాపితమైంది. ప్రపంచంలో అతి పెద్ద పెట్టుబడిదారీ దేశమైన అమెరికాలో 'ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్'ను 1913 లో, కెనడాలో 1934 లో స్థాపించారు.

1920 లో బ్రెస్సెల్స్‌లో జరిగిన అంతర్జాతీయ విత్త సమావేశంలో కేంద్ర బ్యాంకు లేని దేశాల్లో వీలైనంత తొందర్లో కేంద్ర బ్యాంకులను స్థాపించాలని తీర్మానించారు. దీనికి అనుగుణంగా చాలా దేశాల్లో కేంద్ర బ్యాంకులను స్థాపించారు.

కేంద్ర బ్యాంకు నిర్వచనం

కేంద్ర బ్యాంకు నిర్వచనం అది నిర్వహించే విధులను అనుసరించి ఉంటుంది. కేంద్ర బ్యాంకు విధులు వివిధ దేశాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. ఒకే దేశంలో వివిధ కాలాల్లో వివిధ రకాలుగా ఉంటాయి. అందువల్ల కేంద్ర బ్యాంకుకు అందరికీ ఆమోదయోగ్యమైన నిర్వచనాన్ని ఇవ్వడం కష్టం.

- కేంద్ర బ్యాంకు ప్రధానమైన విధి స్థిరత్వాన్ని కాపాడటం. అంటే ద్రవ్య ప్రవాహాన్ని నియంత్రించడం. - కిష్, ఎల్‌కిన్
- ప్రజల శ్రేయస్సు దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలోని ద్రవ్య పరిమాణాల పెరుగుదల, తరుగుదలను అజమాయిషీ చేయడం కేంద్ర బ్యాంకు ముఖ్య విధి - కెంట్
- కేంద్ర బ్యాంకు అనేది వాణిజ్య బ్యాంకులకు అంతిమంగా రుణాలిచ్చి ఆదుకునే వ్యవస్థ - హాత్రే
- ద్రవ్య విధానాన్ని అమలు పరచడం కేంద్ర బ్యాంకు ముఖ్యవిధి - సేయర్స్
- కేంద్ర బ్యాంకు ద్రవ్య, బ్యాంకింగ్ నిర్మాణంలో శిఖరం ఆక్రమిస్తున్న బ్యాంకు. ఇది కరెన్సీ నోట్లను జారీ చేయడంలో గుత్తాధిపత్యాన్ని కలిగి ఉండటంతోపాటు అంతిమ రుణదాతగా వ్యవహరిస్తుంది - డికాక్

భారత రిజర్వ్ బ్యాంక్

- భారతదేశ కేంద్ర బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్. దీన్ని RBI చట్టం 1934 కు అనుగుణంగా 1935 ఏప్రిల్ 1 న రూ.5 కోట్ల మూలధనంతో వాటాదార్ల బ్యాంకుగా (Share holders bank) స్థాపించారు.
- 1949 జనవరి 1 న రిజర్వ్ బ్యాంక్‌ను జాతీయం చేశారు. ప్రారంభంలో రిజర్వ్ బ్యాంక్ కేంద్ర కార్యాలయం కలకత్తాలో ఉండేది. 1937 లో దీన్ని శాశ్వతంగా ముంబయికి మార్చారు. సమర్థవంతంగా విధులను నిర్వహించడానికి వీలుగా కోల్‌కతా, దిల్లీ, బెంగళూరు, నాగ్‌పూర్, చెన్నై, హైదరాబాద్, పట్నా నగరాల్లో శాఖలను ఏర్పాటు చేశారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు. నలుగురికి మించకుండా ఉపగవర్నర్లు ఉంటారు. ఆర్‌బీఐ ప్రస్తుత గవర్నర్ ఉర్జిత్ పటేల్.

ఆర్‌బీఐ లక్ష్యాలు

ఎ) కరెన్సీని క్రమబద్ధం చేయడం
బి) ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య స్థిరత్వాన్ని, సుస్థిరతను సాధించడం
సి) పటిష్టమైన ద్రవ్య విధానాన్ని అమలుపరుస్తూ, పరపతిని నియంత్రించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం.
డి) దేశంలో వాణిజ్య బ్యాంకులకు స్నేహితుడిగా, తత్వవేత్తగా, మార్గదర్శకుడిగా వ్యవహరించడం.
ఇ) దేశవ్యాప్తంగా ఒకే రీతిలో పరపతి విధానాన్ని అమలు చేయడం.
ఎఫ్) దేశ ఆర్థిక, కోశ విధానాల్లో ప్రభుత్వానికి సలహాదారుగా వ్యవహరించడం.

ఆర్‌బీఐ విధులు

ఆదర్శమైన ఒక కేంద్ర బ్యాంక్ నిర్వహించే అన్ని ప్రాచీన, ఆధునిక విధులను భారత రిజర్వ్ బ్యాంక్ నిర్వహిస్తుంది. భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 ప్రకారం ఆర్‌బీఐ ఈ కింది విధులను నిర్వహిస్తుంది.

1. ద్రవ్యాన్ని ముద్రించి, చలామణి చేసే గుత్తాధిపత్యం:

భారత రిజర్వ్ బ్యాంక్ చట్టం 1934 సెక్షన్ 22 ప్రకారం కరెన్సీ నోట్లను ముద్రించే గుత్తాధిపత్య అధికారం భారత రిజర్వ్ బ్యాంకుకు ఉంటుంది. రెండు రూపాయల కరెన్సీ నుంచి రూ.2 వేల నోట్ల వరకు ఆర్‌బీఐ ముద్రించి, పంపిణీ చేస్తుంది.

- ఒక రూపాయి నోటు, ఒక రూపాయి నాణేలను భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసినా, వాటి పంపిణీ బాధ్యత మాత్రం ఆర్‌బీఐదే.
- 1956 కు ముందు ఆర్‌బీఐ కరెన్సీ నోట్ల జారీకి అనుపాత నిల్వల పద్ధతిని పాటించింది. 1956 లో అనుపాత నిల్వల పద్ధతిని రద్దు చేసి, 'కనిష్ఠ నిల్వల పద్ధతి' (Minimum Reserve System) ప్రవేశపెట్టింది.
- కరెన్సీ జారీకి రూ. 400 కోట్లు కనీస నిల్వలుగా నిర్ణయించారు. ఇందులో రూ.200 కోట్ల మేర బంగారం, రూ.200 కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఉండాలి. 1957 లో కరెన్సీ నిల్వల పరిమాణాన్ని రూ.400 కోట్ల నుంచి రూ. 200 కోట్లకు తగ్గించారు. ఇందులో రూ. 115 కోట్ల మేరకు బంగారం నిల్వలు, రూ. 85 కోట్ల మేరకు విదేశీ మారక ద్రవ్యం ఉండాలి.

2. ప్రభుత్వ బ్యాంకు:

ఆర్‌బీఐ నిర్వహించే రెండో ముఖ్య విధి- ప్రభుత్వ బ్యాంకుగా వ్యవహరించడం. కేంద్ర ప్రభుత్వానికి, జమ్మూ కశ్మీర్ రాష్ట్రాన్ని మినహాయించి మిగిలిన అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రభుత్వ బ్యాంకుగా, ప్రభుత్వ ఏజెంటుగా ఇది వ్యవహరిస్తుంది. ఆర్థిక, ద్రవ్య విధానాల విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సలహాదారుగా ఉంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున రుణాలను స్వీకరిస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు 90 రోజుల కాలపరిమితితో స్వల్పకాలిక రుణాలను మంజూరు చేస్తుంది. వీటిని 'వేస్ అండ్ మీన్స్' అడ్వాన్స్ అంటారు. కొన్ని అత్యవసర పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తుంది.

3. బ్యాంకులకు బ్యాంకు:

వాణిజ్య బ్యాంకులకు నాయకత్వం వహించి, వాటి కార్యకలాపాలను నియంత్రిస్తుంది. వాణిజ్య బ్యాంకులు తమ లావాదేవీలను ఎప్పటికప్పుడు ఆర్‌బీఐకి పంపాల్సి ఉంటుంది. ఒక కొత్త బ్యాంకు ఆవిర్భవించాలన్నా, ఒక కొత్త శాఖను ఏర్పాటు చేయాలన్నా వాణిజ్య బ్యాంకులు ఆర్‌బీఐ నుంచి లైసెన్సు పొందాల్సి ఉంటుంది.

4. అంతిమ రుణదాత:

అర్హత కలిగిన బిల్లులను రీ-డిస్కౌంట్ చేయటం ద్వారా గానీ, అర్హమైన సెక్యూరిటీల మీద రుణాలు, అడ్వాన్సుల రూపంలో వాణిజ్య బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ నుంచి ఆర్థిక సహాయం పొందవచ్చు. బ్యాంకింగ్ వ్యవస్థలో సంక్షోభం ఏర్పడే పరిస్థితుల్లో వాణిజ్య బ్యాంకులను ఆదుకోవటానికి ఆర్‌బీఐ ఎప్పుడూ అందుబాటులో ఉంటుంది. అందుకే ఆర్‌బీఐని అంతిమ రుణదాత అంటారు.

5. పరపతి నియంత్రణ ద్వారా ఆర్థిక స్థిరత్వం:

వాణిజ్య బ్యాంకులు సృష్టించే పరపతి పరిమాణం ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ, ప్రతిద్రవ్యోల్బణానికి దారితీసి ఒడిదొడుకులు ఏర్పడవచ్చు. పరిమాణాత్మక, గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలను ఉపయోగించడం ద్వారా ఆర్‌బీఐ పరపతి నియంత్రణ చేస్తుంది.

6. అంతర్జాతీయ ద్రవ్యనిధుల పరిరక్షణ:

విదేశీ ద్రవ్య వ్యవహారాలన్నీ ఆర్‌బీఐ ద్వారానే నడుస్తాయి. అంతర్జాతీయ చెల్లింపుల శేషంలో ఏర్పడే లోటును పూరించడానికి విదేశీ మారకంగా ఉపయోగించే బంగారు నిల్వలను, విదేశీమారక ద్రవ్య నిల్వలను పరిరక్షించడం ఆర్‌బీఐ విధుల్లో ఒకటి.

7. క్లియరింగ్ హౌస్‌ల నిర్వహణ:

బ్యాంకుల నిత్యావసరాల్లో పనులను సులభతరం చేసే నిమిత్తం కొన్ని ముఖ్య కేంద్రాల్లో ఆర్‌బీఐ క్లియరింగ్ హౌస్‌లను నిర్వహిస్తోంది. క్లియరింగ్ హౌస్‌ల ద్వారా జరిగిన వ్యవహారాల వల్ల ఏయే వాణిజ్య బ్యాంకులు ఎక్కువ రుణాలు ఇస్తున్నాయో ఆర్‌బీఐకి తెలుస్తుంది.

8. పర్యవేక్షక విధులు:

భారతదేశ బ్యాంకింగ్ వ్యవస్థలో రిజర్వ్ బ్యాంకు శిఖరాగ్ర సంస్థ. బ్యాంకింగ్ సంస్థలపై నియంత్రణ, పర్యవేక్షణ ద్వారా డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడుతుంది. ఆర్థిక వ్యవస్థలో మోసపూరిత కార్యకలాపాల నియంత్రణకు అవసరమైన విధివిధానాలను అమలుపరచడం ద్వారా బ్యాంకు నిధులు సమర్థవంతంగా ఆర్థికాభివృద్ధికి ఉపయోగపడేలా చూస్తుంది.

9. అభివృద్ధిపరమైన విధులు:

భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనేక అభివృద్ధిపరమైన, ప్రగతి పూర్వకమైన విధులను నిర్వహిస్తుంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి, అవస్థాపన సౌకర్యాల కల్పనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అవసరమైన చర్యలను ఆర్‌బీఐ చేపడుతుంది.

- వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి కోసం 1963 లో వ్యవసాయ పునఃవిత్త కార్పొరేషన్‌ను, 1982 లో నాబార్డ్‌ను స్థాపించారు.
- పారిశ్రామికాభివృద్ధి సాధించడానికి 1948 లో భారత పారిశ్రామిక విత్త కార్పొరేషన్‌ను, 1953 లో రాష్ట్ర విత్త కార్పొరేషన్‌లు, 1964 లో భారత పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకు (ఐడీబీఐ), భారతదేశ యూనిట్ ట్రస్ట్ (యూటీఐ)ను ఆర్‌బీఐ స్థాపించింది.



రచయిత
-సి.హెచ్.వెంకట్ రెడ్డి
అసిస్టెంట్ ప్రొఫెసర్

ఆర్‌బీఐ ద్రవ్యవిధానం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య పరిమాణం ముఖ్యంగా పరపతి రూపంలో బ్యాంకులు సృష్టించే ద్రవ్యం ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. కానీ, అదే సమయంలో ద్రవ్యోల్బణం, స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు, ఆదాయ అసమానతలు పెరగడానికి, వ్యాపార చక్రాలు ఏర్పడటానికి ద్రవ్య పరిమాణం కారణం అవుతుంది. కాబట్టి ఈ సమస్యలను అధిగమించి, నిర్దిష్ట లక్ష్యాలను సాధించడానికి భారత రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధానాన్ని అమలు చేస్తుంది.

ద్రవ్య విధానం ముఖ్య లక్ష్యాలు:

ఎ) ధరల స్థాయి నియంత్రణ, వ్యాపార చక్రాల నియంత్రణ
బి) సంపూర్ణ ఉద్యోగిత సాధించడం
సి) త్వరిత ఆర్థికాభివృద్ధికి తోడ్పడటం
డి) ఆదాయ అసమానతలు తగ్గించడం
ఇ) విదేశీ మారకపు రేట్ల స్థిరత్వానికి కృషి చేయడం
ఎఫ్) చెల్లింపుల శేషంలో సమతౌల్యం సాధించడం
జి) ప్రాంతీయ సమానాభివృద్ధికి కృషి చేయడం

ద్రవ్య విధాన/ పరపతి నియంత్రణ సాధనాలు

రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య పరిమాణం, ఉపయోగాలను నియంత్రించడానికి చేపట్టే విధానాన్నే 'ద్రవ్యవిధానం' అంటారు. ద్రవ్య విధాన సాధనాలు లేదా పరపతి నియంత్రణ సాధనాలు రెండు రకాలు. అవి.

1. పరిమాణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు
2. గుణాత్మక పరపతి నియంత్రణ సాధనాలు

- పరిమాణాత్మక పరపతి నియంత్రణలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ దేశంలో పరపతి పరిమాణాన్ని, ద్రవ్య సరఫరాను నియంత్రిస్తుంది.
- గుణాత్మక పరపతి విధానం అంటే పరపతి, ద్రవ్య సరఫరా ఉపయోగాన్ని నియంత్రించడం. దీనికోసం మార్జిన్లను మార్చడం, విచక్షణాత్మక వడ్డీరేటు, వినియోగదారుల పరపతి నియంత్రణ, పరపతి రేషనింగ్, నైతికోద్బోధ, ప్రత్యక్ష చర్యలు లాంటి విధానాలను ఆర్‌బీఐ పాటిస్తుంది.

IBPS - RRBs Recruitment

No. of Questions: 80 **Maximum Marks: 80** **Time: 45 Mts.**

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

Reasoning Ability

Directions (1-5): In each of the following questions, relationship between different elements is shown in the statements. The statements are followed by two Conclusions numbered I and II. Study the Conclusions based on the given statements and mark the appropriate answer: Give answer

1) If both the Conclusion I and Conclusion II are true
2) If either Conclusion I or Conclusion II is true
3) If neither Conclusion I nor Conclusion II is true
4) If only Conclusion I is true
5) If only Conclusion II is true

1. Statements: $A \leq R \leq N = G \geq T > S$
Conclusions: I. $A < S$ II. $A = S$

(2 - 3):
Statements: $C > R \leq E = T$; $R < Y$; $U \geq E$

2. Conclusions: I. $C > Y$ II. $U \geq Y$

3. Conclusions: I. $U \geq R$ II. $T \leq U$

(4-5):
Statements: $P \geq R = B \leq S$; $C \leq B > Z$

4. Conclusions: I. $Z = P$ II. $S \leq Z$

5. Conclusions: I. $C < S$ II. $C = S$

Directions (6 - 7): These questions are based on the position of English alphabets.

6. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to the group?
1) LOJ 2) FID 3) RUP
4) ILN 5) CFA

7. Which of the following will be the next letter in the following letter series?
B C E H L ?
1) Q 2) P 3) O
4) Cannot be determined 5) None of these

Directions (8 - 10): Study the following information to answer the given questions:

A building has seven floors numbered one to seven, in such a way that the ground floor is numbered one, the floor above it, number two and so on such that the topmost floor is numbered seven. One out of seven people viz. A, B, C, D, E, F and G lives on each floor. A lives on fourth floor. E lives on the floor immediately below F's floor. F does not live on the second or the seventh floor. C does not live on an odd numbered floor. B does not live on a floor immediately above or below C's floor. D does not live on the top-most floor. G does not live on any floor below E's floor.

8. Who lives on the topmost floor?
1) B 2) C 3) E 4) G
5) Cannot be determined

9. Who lives immediately above D's floor?
1) A 2) B 3) C 4) F 5) G

10. Four of the following five are alike in a certain way and so form a group. Which is the one that does not belong to that group?
1) F 2) D 3) B 4) G 5) C

Directions (11 - 15): Study the following information to answer the given questions:

In a Group of 5, each person has an exclusive and different preference (has/ likes) for a pen, a watch and a car. Pen preferences are



Parker, Lamy, Pointer, Lexi and Cello. Car preferences are WagonR, Swift, Santro, Mica and City. Watch preferences are Timex, Titan, Fastrack, Samay and Citizen. Suman has Mica and Parker but does not prefer among watches -Titan or Fastrack. The one who has Swift, likes Fastrack. Mrudula has preference for City, Cello and Citizen. Amit has preference for Lamy and Timex. Veena prefers WagonR and Lexi. Harsh's preference for a watch is not Titan.

11. Which watch is Suman's preference?
1) Titan 2) Fastrack 3) Samay
4) Cannot be determined 5) None of these

12. Which pen is Harsh's preference?
1) Lamy 2) Pointer 3) Lexi
4) Cannot be determined 5) None of these

13. Which watch is Harsh's preference?
1) Samay 2) Fastrack 3) Timex
4) Cannot be determined 5) None of these

14. Who's preference is Swift?
1) Harsh 2) Amit 3) Veena
4) Cannot be determined 5) None of these

15. Which watch is Veena's preference?
1) Samay 2) Fastrack 3) Titan
4) Cannot be determined 5) None of these

Directions (16 - 18): In each question below is given a statement followed by two assumptions numbered I and II. An assumption is something supposed or taken for granted. You have to consider the statement and the following assumptions and decide which of the assumptions is implicit in the statement. Give answer

1) If only assumption I is implicit.
2) If only assumption II is implicit.
3) If either assumption I or II is implicit.
4) If neither assumption I nor II is implicit.
5) If both assumptions I and II are implicit.

16. Statement: Please send an official letter rather than semiofficial on this subject this time.
Assumptions:
I. The format and emphasis of different types of letters is different.
II. We can send different types of letters on the same subject.

17. Statement: Please check the availability of 2 tickets from Delhi to Lucknow.
Assumptions:
I. Person checking knows the desired mode of travel.
II. Person checking knows the details of the person travelling.

18. Statement: If you want to increase your writing speed, use 0.7 pen.
Assumptions:
I. There are different types of pens available.
II. The person being told understands what is 0.7 pen.

Directions (19 - 20): Each of the questions below consists of a question and two statements numbered I and II given below it. You have to decide whether the data provided in the statements are sufficient to answer the question. Read both the statements and Give answer

1) If the data in statement I alone is sufficient to answer the question, while the data in statement II alone is not sufficient to answer the question.
2) If the data in statement II alone is sufficient to answer the question, while the data in statement I alone is not sufficient to answer the question.
3) If the data either in statement I alone or in statement II alone is sufficient to answer the question.
4) If the data in both the statements I and II together are not sufficient to answer the question.
5) If the data in both the statements I and II together are necessary to answer the question.

19. On which day was Yasir born? (His date of birth is February 29)
I. He was born between year 2005 and 2011.
II. He will complete 4 years on February 29, 2012.

20. Out of 64 students, 38 play both chess and cricket. How many students play only chess?
I. Out of 64 students, 22 students don't play any game. 4 students play only cricket.
II. Out of 64 students, 20 are girls and 10 of them don't play any game.

Directions (21 - 25): Study the following information carefully and answer the questions given below:

Nine persons – P, Q, R, S, T, U, V, W and X - are seated in a straight line facing north but not necessarily in the same order. T sits fourth to the left of W. Neither T nor W sits at the extreme ends of the line. Only one person sits between X and R. Neither X nor R is an immediate neighbour of W. P sits second to the right of X. Only two persons sit between P and S. Q is not an immediate neighbour of S or P. V is not an immediate neighbour of X.

21. What is the position of V with respect to Q?
1) Fifth to the right
2) Immediate neighbour
3) Second to the right
4) Third to the right
5) Other than those given as options

22. Which of the following represents persons seated at two extreme ends of the line?
1) S, R 2) Q, S 3) R, P
4) X, Q 5) V, X

23. How many persons are seated between R and P?
1) One 2) Two 3) Three
4) Four 5) None

24. If T is related to V and Q is related to P in a certain way, to which of the following would X be related to following the same pattern?
1) Q 2) T 3) R 4) S 5) W

25. Who amongst the following sits exactly in the middle of the persons who sits seventh from the left and the person who sits sixth from the right?
1) P 2) Q 3) T 4) S 5) V

Directions (26 - 30): Study the following information carefully and answer the questions given below :

Seven persons namely, M, N, O, P, Q, R and S attended seminars in seven different cities viz, London, Paris, Bangkok, New York, Madrid, Tokyo and Seoul on seven different days of the same week starting from Monday to Sunday, but not necessarily in the same order. S attended Seminar on Wednesday. Only one person attended Seminar between S and the person who attended Seminar in Seoul. Only three persons attended Seminars between R and the person who attended Seminar in Seoul. Only one person attended Seminar between Q and the person who attended Seminar in Seoul. O attended Seminar immediately before P. Only two persons attended Seminars between P and the person who attended Seminar in Bangkok. M did not attend Seminar on Saturday. M attended Seminar immediately before the person who attended Seminar in Tokyo. N attended Seminar immediately before the person who attended Seminar in London. O did not attend Seminar in New York. N attended Seminar in Madrid but not on Monday.

26. Four of the following five are alike in a certain way as per the given arrangement and hence form a group. Which is the one that does not belong to that group?
1) O – Wednesday 2) N – Friday
3) M - Thursday 4) Q – Saturday
5) S - Tuesday

27. Which of the following represents the day on which N attended a Seminar?
1) Saturday 2) Sunday 3) Thursday
4) Tuesday
5) Other than those given as options

28. Who amongst the following attended Seminar in Seoul?
1) M 2) O 3) Either M or P 4) P
5) Cannot be determined

29. Which of the following combinations of Day-Person-City is definitely true?
1) Monday – Q – Bangkok
2) Friday – M – London
3) Saturday – R – Tokyo
4) Tuesday – N – Madrid
5) Thursday – O – Paris

30. Which of the following statements is true as per the given arrangement?
1) The one who attended Seminar in New York attended on Tuesday.
2) N attended Seminar on Saturday immediately after P.
3) M attended Seminar exactly between S and O
4) P attended Seminar on Tuesday in Paris
5) None of the given statements is true

Key

1-3	7-1	13-2	19-3	25-1
2-3	8-4	14-1	20-1	26-3
3-1	9-3	15-3	21-5	27-1
4-3	10-5	16-5	22-2	28-4
5-2	11-3	17-1	23-3	29-5
6-4	12-2	18-5	24-4	30-2.

(మిగతా ప్రశ్నలు రేపటి పేజీల్లో)

Mail your feedback to..
pratibhadesk@eenadu.net

హాయ్! బుజ్జీ!!

కృష్ణా ముకుందా మురారీ!

చిన్ని కన్నయ్య పుట్టిన రోజు కృష్ణాష్టమి. ఈ పండగ వచ్చిందంటే మన దేశమంతా సందడే సందడి. వీధి వీధినా ఉట్లు కొడుతూ, గోపాలుణ్ని భక్తిగా ఆరాధిస్తూ అన్ని చోట్లా వేడుకలే. ఈ సందర్భంగా కృష్ణుడికి సంబంధించిన కొన్ని విశేషాలు తెలుసుకుందామా!



ఎత్తైన గుడి!

- ప్రపంచంలోనే ఎత్తైన కృష్ణుడి గుడిగా 'బృందావన చంద్రోదయ మందిర్' రికార్డులకెక్కింది.
- దీని ఎత్తు 700 అడుగులు అంటే దాదాపు 70 అంతస్తుల భవనమంత ఎత్తు.
- ఇదున్నది ఉత్తర్‌ప్రదేశ్‌లోని బృందావన్‌లో.
- 2014లో ప్రారంభమైన దీని నిర్మాణం మరికొంత కాలంలోనే పూర్తికానుంది.
- పండగ సందర్భంగా ఇక్కడి రాధాకృష్ణుల విగ్రహ మూర్తులకు భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తారు.




శ్రీకృష్ణునికీ ఉందో మ్యూజియం

- ఈ మ్యూజియం పేరు 'శ్రీకృష్ణ సంగ్రహాలయ్.'
- హరియాణాలోని కురుక్షేత్రలో ఉంది.
- రకరకాల కృష్ణుడి ప్రతిమల్ని ఇక్కడ చూడొచ్చు. కళాకారులు వేసిన కళాఖండాలు ఓవైపు కనువిందు చేస్తాయి. శిలలతో చెక్కిన శిల్పాలొకవైపు; మట్టి, కంచుతో తయారుచేసిన రకరకాల విగ్రహాలు మరోవైపు దర్శనమిస్తాయి.
- అర్జునుడికి కృష్ణుడు భగవద్గీతను బోధించడం, అంపశయ్యపై ఉన్న భీష్ముడు... లాంటి మహాభారతంలోని సన్నివేశాలు ఇక్కడ నిలువెత్తు బొమ్మల రూపంలో కనువిందుచేస్తాయి.

మీకు తెలుసా?

- ఈ పండగను మనతోపాటు నేపాల్, బంగ్లాదేశ్, ఫిజి, పాకిస్థాన్... దేశాల్లోనూ చేసుకుంటారు.



చేత వెన్నముద్ద!

- చిన్ని కృష్ణుడి వెన్న ముద్ద తమిళనాడులోని మహాబలిపురంలో ఉంది.
- వాస్తవానికి ఇది ఓ పెద్ద రాయి. దీని పేరే 'కృష్ణుని వెన్న ముద్ద'.
- కన్నయ్య ఓసారి అమ్మ మజ్జిగ కుండలోని వెన్నముద్దను దొంగిలించి తెచ్చాడని, అదే ఇక్కడ రాయి రూపంలో మారిందని చెబుతారు.



- దాదాపు ఆరు మీటర్ల ఎత్తు, ఐదు మీటర్ల వెడల్పు ఉన్న ఇది 250 టన్నులకుపైగా బరువుంటుందట.
- పూర్తిగా ఏటవాలు ప్రదేశంలో కొంచెం మాత్రమే భూమిపై ఆనుకుని ఉంటుందిది. చూస్తే అమ్మో కిందికి దొర్లి పడిపోతుందేమోనని భయమేస్తుంది. అలా ఎప్పుడైనా జారిపోతుందేమోనని దీన్ని ఇక్కడి నుంచి కదల్చడానికి చాలా ప్రయత్నించారు. 1908లో ఒకసారి ఏడు ఏనుగులతో దీన్ని పక్కకి లాగించారు. అంతకంటే ముందు పల్లవ రాజైన నరసింహ వర్మన్ సైతం దీన్ని జరిపించేందుకు ప్రయత్నించారు. అయితే 1200 ఏళ్లుగా ఇది ఒక్క అంగుళమైనా కదలకుండా అలానే ఉంది.



ఐదు తేడాలు కనుక్కోండి





కలలుకంటూ కూర్చుంటే
పని అణువంతైనా ముందుకు
సాగదు, కష్టపడితేనే
పూర్తవుతుంది
- భగవద్గీత

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- flute = వేణువు
- నవనీతం = తాజావెన్న

నవ్వుల జల్లులు!

మొదటివ్యక్తి: నాలుగో నెంబరు ప్లాట్‌ఫారానికి ఎలా వెళ్లాలండీ?
రెండో వ్యక్తి: ఫ్లాట్‌ఫారం టిక్కెట్టు కొనుక్కుని!
- **దండెం రాజయ్య,** డోర్నకల్

టీచర్: గోపీ అదేంటి? సగం పుస్తకం చింపేశావు?
గోపి: మీరే కదా టీచర్ పొదుపుగా ఉండాలన్నారు. అందుకే మరో సగం ఇంట్లో దాచా.
- **ఎం. లింగమూర్తి,** నల్లగొండ

చిలిపి ప్రశ్న

వేగంగా పరిగెత్తే నది?
- రెడ్డి రామలక్ష్మి, కాకినాడ

చెప్పగలరా?

మాటలో ఉన్నా కానీ ఆటలో లేను,
ధరంలో ఉన్నా కానీ వరంలో లేను,
ఆవులో ఉన్నా కానీ ఆకులో లేను,
పాడులో ఉన్నా కానీ పాములో లేను.
ఇంతకీ నేనెవరో చెప్పగలరా?

కిట్టయ్యవే అన్నీ!

ఇక్కడున్న సినిమా పేర్లు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి.

శ్రీకృష్ణ పాండవీయం, శ్రీకృష్ణ విజయం, శ్రీకృష్ణ సత్య, శ్రీకృష్ణమాయ, శ్రీకృష్ణతులాభారం, కృష్ణ లీలలు. ముకుంద, మురారి, గోపాల గోపాల, కన్నయ్యకిట్టయ్య, శ్రీకృష్ణార్జునయుద్ధము

గో	శ్రీ	కృ	ష్ణ	స	త్య	శ్రీ	ము
పా	కృ	ష్ణ	కు	క	ణి	రా	ద్ధ
ల	ష్ణ	లీ	య	న్న	రి	శ్రీ	యు
గో	తు	ల	మా	య్య	ము	కృ	న
పా	లా	లు	ష్ణ	కి	కుం	ష్ణ	ర్జు
ల	భా	రా	కృ	ట్ట	ద	వి	ష్ణా
రు	రం	ధ	శ్రీ	య్య	స	జ	కృ
శ్రీ	కృ	ష్ణ	పాం	డ	వీ	యం	శ్రీ

కృష్ణయ్య నామాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

L	H	R	S	H	I	K	E	S	H	A
Y	M	A	F	X	Y	T	Q	Y	Q	P
Z	U	L	C	T	R	V	K	A	H	A
F	R	Z	L	Y	G	N	D	M	R	R
P	L	M	U	K	U	N	D	A	D	M
T	I	G	N	L	I	T	D	L	B	A
Z	D	G	F	V	M	O	A	V	L	D
X	H	L	O	C	M	R	Z	R	D	H
K	A	G	G	A	Y	K	R	L	G	A
L	R	Q	D	C	N	R	M	D	G	V
M	A	D	H	U	S	U	D	A	N	A

GOVINDA,
MUKUNDA,
HRSHIKESHA,
MADHAVA,
MURLIDHARA,
ACYUTA,
DAMODARA,
MADHUSUDAN




మాట్లాడుతున్న మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి

ఓర్వలేకనే జగన్ విమర్శలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కాల్చి పారేయాలని.. ఉరి తీయాలంటూ.. తెదేపా అధినేత చంద్రబాబుపై జగన్ చేస్తున్న విమర్శలు అర్థరహితమని, అభివృద్ధిని చూసి ఓర్వలేకనే నోరుపారేసుకోవడాన్ని మాజీ మంత్రి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఖండించారు. పట్టణంలోని ఎన్టీఆర్ ట్రస్టు భవనంలో ఆదివారం నియోజకవర్గ పార్టీ శ్రేణుల సమావేశానికి ఆయన ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ఫ్యాక్షన్ కుటుంబం నుంచి వచ్చారనేందుకు ఆయన మాటలే నిదర్శనమన్నారు. నంద్యాలలో తెదేపా తప్పక గెలుస్తుందని, అక్కడున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ప్రజలే తగిన సమయంలో.. తగిన రీతిలో జగన్‌కు గుణపాఠం చెప్తారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇక్కడి నియోజకవర్గానికి అవసరమైన నిధులు పుష్కలంగా అందజేస్తున్నారని, అభివృద్ధి అన్నది తెదేపా వల్లనే సాధ్యమని తెలిపారు. ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు బాధ్యతలు చేపట్టడం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు గురవయ్యనాయుడు, పార్థసారథి, మునిరాజానాయుడు, చెంచయ్యనాయుడు, పొన్నారావు, మురళీనాయుడు, చిన్నారెడ్డి, పాపిరెడ్డి, కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్య క్షేత్రం.. శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ఎంతో మహిమ కలిగిన శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం మతసామరస్యతకు ప్రతీకగా నిలుస్తోందంటూ సినీ నేపథ్యగాయకుడు మనో అన్నారు. పట్టణంలోని బి.పి. అగ్రహారంలో కొలువుదీరిన హజరత్ జంలేషా పీర్ చిష్టియా ఖాదరీ (దర్గా)ను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ సభ్యులు ఆయన్ను ఘనంగా స్వాగతించారు. ప్రత్యేక ప్రార్థనలు చేపట్టాక ఆయన మాట్లాడుతూ దర్గా దర్శనం వల్ల జన్మ ధన్యమైందని, ఎప్పటి నుంచో ఈ దర్గాను దర్శించుకునేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికి ఆ ఆశ నెరవేరిందన్నారు. ఉరుసు ఉత్సవంలో ముఖ్యమైన తహలీల్ ఫాతెహ కార్యక్రమం రోజున ఇక్కడకు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఇక్కడ హిందువులు, ముస్లింలు ఎంతో ఐక్యతతో కలసి.. ఈ విశేషోత్సవాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగానూ, మత సామరస్యతను చాటే విధంగా ఉండటం ప్రత్యేకతని వెల్లడించారు. కార్యక్రమంలో దర్గా పీఠాధిపతులు సయ్యద్‌అహ్మద్ ఖాదరీ, బాబాఫరీద్, జమ్రుద్‌బాషా, ఫాతిమా, నాగేశ్వరరావు, రాజేష్, గౌస్ మొహిద్దీన్, అన్వర్, మోహన్‌భార్గవ్, రమేష్‌బాబు, కృష్ణారెడ్డి, కాలేషా, సతీష్, వెంకటేష్‌బాబు, డిల్లీకుమార్, జంలేషా, షకీల్, మహ్మద్, యూసఫ్ పాల్గొన్నారు.



పట్టణంలోని దర్గాను దర్శించుకుంటున్న సినీ నేపథ్యగాయకుడు మనో

నేడు నగరానికి మంత్రి కామినేని

రుయా చిన్నపిల్లల ఆసుపత్రిలో వెంటిలేటర్ల ప్రారంభం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ సోమవారం నగర పర్యటనకు రానున్నారు. ప్రభుత్వ రుయాలోని చిన్నపిల్లల ఆసుపత్రిలో కొత్తగా వచ్చిన ఆరు వెంటిలేటర్లను సోమవారం సాయంత్రం 4గంటలకు మంత్రి ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిన్నపిల్లల ఆసుపత్రిలో నాలుగు వెంటిలేటర్లు పనిచేస్తుండగా కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరో ఆరు కొత్త వెంటిలేటర్లను చిన్నపిల్లల ఆసుపత్రికి కేటాయించింది.

నేడు సేవా టిక్కెట్ల జారీ

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వరస్వామివారి విశేషమైన ఆర్జిత సేవా టిక్కెట్లను తితిదే సోమవారం జారీ చేయనుంది. కరెంటు బుకింగ్ కింద సుప్రభాతం 50, తోమాల 14, అర్చన 26, కల్యాణోత్సవం 80 టిక్కెట్లు వంతున అందుబాటులో ఉన్నాయి. యాత్రికులు తిరుమల కేంద్రీయ విచారణ కార్యాలయ(సీఆర్వో) ఆవరణలోని ఆర్జితం కేంద్రం వద్దకు చేరుకుని బయోమెట్రిక్ విధానం కింద నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. అందుబాటులో ఉన్న టిక్కెట్లను బట్టి భక్తులను ఎలక్ట్రానిక్ లాటరీ కింద ఎంపిక చేస్తారు. ఎంపికైన భక్తులు రాత్రి ఎనిమిదింటి లోపు టిక్కెట్లు కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అర్చన రూ.220, తోమాల రూ.220, కల్యాణోత్సవం రూ.1,000, సుప్రభాతం రూ.120గా తితిదే నిర్ణయించింది.

93 వేల మందికి శ్రీవారి దర్శనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారిని 93 వేల మంది భక్తులు శనివారం దర్శించుకున్నారు. తెల్లవారు జామున మూడు నుంచి అర్ధరాత్రి వరకు 93,290 మంది భక్తులు శ్రీవారి సేవలో తరించినట్లు తితిదే తెలిపింది. ఆదివారం తెల్లవారు జామున మూడు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు 69,939 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి భక్తులను అనుమతించారు. స్వామి సన్నిధిలో మహిళలు దర్శనం అమలు చేశారు. శనివారం శ్రీవారికి 57,214 మంది తలనీలాలు సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.42 కోట్లు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారి హుండీ ఆదాయం రూ.3.42 కోట్లు మేర ఆదివారం వచ్చింది. స్వామివారికి భక్తులు శనివారం సమర్పించుకున్న కానుకలను లెక్కించగా ఆదాయ వివరాలు వెల్లడయ్యాయి. యాత్రికులు రద్దీ అత్యధికంగా ఉండడంతో స్వామివారి హుండీ ఆదాయం మొత్తం ఎక్కువగా వచ్చింది.

ఎర్రదొంగల్లో మార్పునకు కృషి

☛ వనాలపెంపుతో ఉపాధి ☛ ఐఐపీఎమ్‌తో ఒప్పందం కుదుర్చుకున్న ఐజీ

న్యూస్‌టుడే, జీవకోన (తిరుపతి)

ఎర్ర దొంగలకు మెరుగైన జీవనోపాధి కల్పించి, వారి ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ఏపీ ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్‌ఫోర్స్ కొత్త ప్రయత్నాన్ని ప్రారంభించింది. టాస్క్‌ఫోర్స్ ఐజీ కాంతారావు నేతృత్వంలో అధికారుల బృందం ఆదివారం బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్(ఐఐపీఎమ్)సంస్థతో సమావేశమైంది. ఈ సందర్భంగా ఐఐపీఎమ్ డైరెక్టర్ డాక్టర్ ధనకుమార్‌తో చర్చించి, పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ ఐజీ మాట్లాడుతూ సంస్థ దక్షిణ భారతదేశం మొత్తానికి బెంగళూరు కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వ, అటవీ భూముల్లో సంస్థ ద్వారా వాణిజ్య, ఉద్యాన పంటలను పండిస్తారని, కొండ, లోయ ప్రాంతాల్లో కాఫీ, టీ పంటలను సాగుచేయడంలో కృషి జరుగుతున్నట్లు వివరించారు. తద్వారా అటవీ, కొండ ప్రాంతాల్లో జీవించే వారికి ఉపాధి కల్పిస్తారని అన్నారు. ప్రతి మనిషికి రోజుకు రూ.500 కూలీ ఇస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కేరళ రాష్ట్రంలో సంస్థ మొక్కలు, తోటలు పెంచుతూ అక్కడివారికి ఉపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతమైనట్లు పేర్కొన్నారు. తమిళనాడులో కూడా ఈ పథకాన్ని అమలు చేసినా అక్కడ విజయవంతం కాలేదన్నారు. ఇక్కడి వారు ఎక్కువగా ఎర్రచందనం అక్రమ రవాణా మీదనే ఆధారపడటం ఇందుకు కారణమని తెలిపారు. గతంలో తమిళనాడు ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకే ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్నారని చెబుతూ పలువురు నాయకులు, పలుప్రజా సంఘాలు మద్దతుగా నిలిచారన్నారు. మొక్కలు నాటడం ద్వారా రూ.500 కూలీ వస్తున్నప్పుడు ఎందుకు ఎర్రచందనం అక్రమ రవాణా కోసం వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పుడు ఇదే అంశాన్ని తమిళనాడులోని స్మగ్లర్లకు నిలయంగా ఉన్న గ్రామాల్లోకి తీసుకుపోతామన్నారు. ఈ విధానాన్ని తమిళనాడులో ఎర్రచందనం స్మగ్లర్లకు నిలయంగా ఉన్న జావాదిమలై ప్రాంతంలో అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందుకు ఐఐపీఎమ్‌తో భాగస్వామ్యమై అక్కడి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కూలీ కోసం ఎర్రచందనం అక్రమ రవాణాకోసం వచ్చి, కేసులకు, శిక్షలకు గురై, కుటుంబాలను దూరం చేసుకోవడంకంటే, మొక్కలు నాటడం ద్వారా ఉపాధి పొందాలనే విషయాన్ని అందరిలోనూ కల్పిస్తామన్నారు. త్వరలోనే ఐఐపీఎమ్‌తో కలసి కార్యాచరణ ప్రారంభిస్తామని తెలిపారు.




కేరళలో ఐఐపీఎమ్ అభివృద్ధి చేసిన టీ ఎస్టేట్

వేరుసెనగలో ఎర్రగొంగళి పురుగు

ప్రస్తుతం జూన్, జులై మాసాల్లో విత్తిన వేరుసెనగను ఎర్రగొంగళి పురుగులు ఆశించాయి. ఇవి ఒక పొలం నుంచి మరో పొలంలోకి ప్రవేశించి ఆ ప్రాంతంలోని వేరుసెనగను నష్టపరుస్తాయి. రైతులు సామూహికంగా కొన్ని నివారణ చర్యలు చేపడితే ఎర్రగొంగళిని పూర్తిగా అరికట్టవచ్చని శాస్త్రవేత్తలు వివరించారు.

రెక్కల పురుగులు: జూన్, జులై నెలల్లో పడే వర్షాలకు భూమిలోని కోశస్థదశ నుంచి బయటకు వస్తాయి. ఈ రెక్కల పురుగులు తెలుపుతో కూడిన లేత గోధుమ రంగులో ఉండి పైరెక్కల అంచున పసుపు చార కల్గి ఉంటాయి. తల్లి రెక్కల పురుగులు ఒక్కొక్కటి దాదాపు వెయ్యికి పైగా పసుపు పచ్చని/తెల్లని గుడ్లను గుంపులు గుంపులుగా వేరుసెనగ ఆకులపై, గడ్డి మొక్కలపైన, కరెంట్ స్తంభాలపైన అలాగే పరిసర ప్రాంతాల్లో ఎక్కడబడితే అక్కడ పెడతాయి.

గొంగళి పురుగు దశ: గొంగళి పురుగు 5 దశలలో పెరిగి పెద్దదవుతుంది. గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులు పొలంలోని వేరుసెనగ, కంది, అలసంద, జొన్న వంటి పంటలను ఆశించి వాటి పచ్చదనాన్ని గోకి తింటాయి. బాగా ఎదిగిన గొంగళి పురుగులు ఆకులను, ఈనెలను పూర్తిగా తినేసి కొమ్మలు, మొదళ్లు మాత్రమే మిగులుస్తాయి. గొంగళి పురుగు చివరి దశలో, భూమి లోపలికి వెళ్లి కోశస్థ దశలోకి ప్రవేశిస్తాయి. ఈ దశలో 6-8 నెలలుండి, తదుపరి సంవత్సరం మే, జూన్ నెలల్లో పడే వర్షాలకు రెక్కల పురుగులుగా బయటకు వస్తాయి. వీటిని సకాలంలో నివారించకపోతే పూర్తి పంటను నాశనం చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి.



చేపట్టాల్సిన చర్యలు

★ వర్షం పడిన మరుసటి రోజు రాత్రి 7-10 గంటల మధ్య రైతులు సామూహిక మంటలు వేయడం ద్వారా లేదా దీపపు ఎరలను అమర్చడం ద్వారా రెక్కల పురుగులను నాశనం చేయవచ్చు.

★ గుడ్ల సముదాయాలను అప్పుడే గుడ్ల నుంచి వచ్చిన పిల్ల పురుగులను నాశనం చేయాలి.

★ అలసంద లేదా ఆముదం ఎర పంటలను వేయడం వల్ల ఎర్రగొంగళి పురుగులు వేరుసెనగ కంటే వీటికే ఎక్కువ ఆకర్షింపబడతాయి.

★ గుడ్ల సముదాయం లేదా పిల్ల పురుగులను గమనించిన వెంటనే వేపనూనె 5 మి.లీ./లీటరు నీటికి లేదా 5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి.

★ జిల్లేడు కొమ్మలను పొలంలో అక్కడక్కడా ఉంచడం వల్ల, పొలం చుట్టూ లోతు సాలు తీసి జిల్లేడు కొమ్మలను ఉంచడం ద్వారా పురుగులు ఆకర్షితమవుతాయి. తర్వాత పురుగులను ఏరి నాశనం చేయవచ్చు.

★ చిన్న గొంగళి పురుగులను గమనించినపుడు పిచికారి చేయడానికి నీటి సదుపాయం లేనట్లయితే, మిథైల్ పారాథియాన్ పొడి మందును ఎకరాకు 10 కిలోల చొప్పున చల్లాలి.

★ ఎదిగిన గొంగళి పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలంలో పిచికారి చేయాలి.

విషపు ఎరలు: పురుగుల మీద ఒత్తుగా ఉన్న వెంట్రుకల వల్ల పురుగుల మందు పిచికారి చేసినప్పటికీ అంతగా ప్రభావం ఉండకపోవచ్చు. ఈ పరిస్థితిలో విషపు ఎరల ద్వారా ఈ పురుగులను నియంత్రించవచ్చు. వరి తవుడు 10 కిలోలు + బెల్లం ఒక కిలో + ఒక లీటరు క్వినాల్‌ఫాస్ తగినంత నీరు కలిపి చిన్న ఉండలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా చల్లి పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

– న్యూస్‌టుడే, కలికిరి గ్రామీణ (చిత్తూరు జిల్లా)

పశువుల్లో మందగుది సమస్య

మందగుది(చిలక్కొట్టుడు) సమస్య వల్ల పశువులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటాయి. ఈ సమస్య ఉంటే వడి వడిగా నడవలేవు. శస్త్రచికిత్స ద్వారా ఈ సమస్య సరిచేయవచ్చు. ఈ సమస్యను తెలంగాణ ప్రాంతంలో దిల్ల, తిమ్మిరి, రాయలసీమలో చిలక్కొట్టుడు, కోస్తాలో మందగుది అని పిలుస్తుంటారు. మందగుది పశువులు పడుకొని లేచి నడిచినపుడు ఈ సమస్య బాగా కనబడుతుంది. నడిచేటప్పుడు కాళ్ల గిట్టలు నేలకు రాసుకొని అరిగిపోతాయి. పాడి పశువుల పాలదిగుబడి తగ్గిపోతుంది. కొంతమంది రైతులు మందగుది ఉన్న పశువులను హీనంగా చూస్తూ అమ్మి వేస్తుంటారు. ఈ సమస్య ఉన్న పశువును పడుకోబెట్టి ఆపరేషన్ చేసి తొడ కాలు బాగాన్ని శుభ్రపరిచి, కీలు భాగంలో గల లిగమెంట్‌ను గుర్తించి, శస్త్రచికిత్స ద్వారా కట్ చేయాలి. ఈ చికిత్స అయిన తరువాత అవసరం అనుకుంటే కట్టువేస్తారు. అవసరమైన మందులు వాడి నయం చేసుకోవచ్చు. శస్త్రచికిత్సను అనుభవం గల వైద్యునితో చేయించాలి. శస్త్రచికిత్స చేసిన పశువులు మామూలుగా నడవగలుగుతాయి.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)

గోవిందా.. గోవింద

శ్రీనివాస నామస్మరణతో ధ్వనిస్తున్న సప్తగిరులు



సేదతీరక తప్పదులే

తిరుమల, న్యూస్‌టుడే: భక్తకోటి గోవింద నామస్మరణతో సప్తగిరులు మారుమోగుతున్నాయి. రెప్పపాటు దర్శనం కోసం వేయికళ్లతో వేలాది మంది నిరీక్షిస్తున్నారు. వరుస సెలవుల వెసులుబాటుతో శ్రీనివాసుని దివ్యమంగళ రూపాన్ని దర్శించి అనుగ్రహం పొందడానికి భక్తకోటి తిరుమల దారిపట్టింది. భక్తితో సమస్యలు అధికమించడానికి ప్రయత్నిస్తున్నారు. తిరుమలలో ఉన్న వసతి సౌకర్యాలకు



అన్ని చోట్ల గంటల తరబడి నిరీక్షణే

మించి ఎన్నో రెట్లు భక్తులు తరలి రావడంతో కొండపైకి చేరినప్పటి నుంచీ అడుగడుగునా సమస్యలు ఎదురవుతున్నాయి. గంటల తరబడి నిరీక్షించినా అద్దె గదులు లభించడం లేదు. తప్పని పరిస్థితుల్లో ఆరుబయటే సేదతీరుతున్నారు. ఇక ధర్మదర్శనానికి కొండంతగా క్యూలైను పెరిగిపోతోంది. శ్రీవారి సన్నిధి దగ్గర నుంచి లడ్డూ, అన్నప్రసాద వితరణ కేంద్రాలు, తలనీలాలు సమర్పించే కల్యాణకట్టలు యాత్రికులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీవారి ధర్మదర్శనానికి 15 గంటల సమయం తీసుకుంటోంది. దివ్యదర్శనం, ప్రత్యేక ప్రవేశ దర్శనం మాత్రం 3 గంటల్లోపు తితిదే పూర్తి చేయిస్తోంది. మరో రెండు రోజుల పాటు రద్దీ ఇలాగే ఉండే అవకాశం ఉన్నందున వేచి ఉన్న భక్తులకు శ్రీవారి



గదుల కోసం బారులు

దర్శనం చేయించడానికి తితిదే చర్యలు తీసుకుంది. ఆదివారం లక్ష మందికి శ్రీవారి దర్శనం చేయించింది. గంటకు 5,500 మంది వరకు శ్రీవారి దర్శనం కల్పించేలా చర్యలు తీసుకున్నారు. తిరుమల జేఈవో శ్రీనివాసరాజు క్యూలైన్ల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమించారు. ఏమాత్రం ఆలస్యం లేకుండా ఆలయంలోకి భక్తుల రాకపోకలకు చర్యలు తీసుకున్నారు.



స్వామి నీవే దిక్కు



ఏ వీధి చూసినా యాత్రికుల సందడే



కళాంజలిలో ఆధునిక వస్త్రశ్రేణి

కళాంజలిలో మగువల మనుసు దోచే ఆధునిక వస్త్ర శ్రేణి కొలువుదీరింది. ఈ తరం అమ్మాయిలు మెచ్చే విధంగా.. ఏ సందర్భంలోనైనా ధరించేందుకు తగ్గట్టుగా సరికొత్త డిజైన్లు వచ్చాయి.

– ఈనాడు, హైదరాబాద్



తిరుమలను కమ్మేసిన మంచు - న్యూస్‌టుడే, తిరుమల

ఉషారవిందాన.. తుషార అందం

తిరుమలలో ఆదివారం వాతావరణం అనూహ్యంగా మారిపోయింది. సప్తగిరులను మేఘాలు దట్టంగా కమ్మేశాయి. పొగమంచు కురిసింది. శీతల పనాలు వీచాయి. చిరుజల్లులు పలకరించాయి. భానుడు మేఘాల నడుమ దోబూచులాడాడు. ప్రకృతి వైవిధ్యంతో భక్తులు పరవశులయ్యారు.



దీర్ఘ సుమంగళీభవ!

- 108 వృద్ధ దంపతులకు సన్మానం
- దక్షిణాది నుంచి హాజరైన ఆర్యవైశ్య దంపతులు

తిరుపతి(తాతయ్యగుంట), న్యూస్‌టుడే: పదేళ్లుగా వృద్ధ దంపతులకు కనకాభిషేక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ఏడాదీ అదే తరహాలో 108 మంది తల్లిదండ్రులకు శాస్త్రోక్తంగా కనకాభిషేకం చేయడం సంతోషంగా ఉందని తిరుపతి వాసవీ ఆర్యవైశ్య సేవాసమాజం నగర అధ్యక్షులు జక్కా సుబ్బరాజు పేర్కొన్నారు. తిరుపతి శ్రీ పద్మావతి కల్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య వృద్ధ దంపతులకు సామూహిక కనకాభిషేక మహోత్సవం నిర్వహించారు. వేదికపై వాసవీ మాత ఉత్సవమూర్తిని ప్రతిష్ఠించి గోపూజ, వినాయక పూజ, సుదర్శన, మృత్యుంజయ హోమాలు చేసి పవిత్ర నదీ జలాలతో అభిషేకించారు. అనంతరం అధ్యక్షులు సుబ్బరాజు మాట్లాడుతూ తల్లిదండ్రులను పూజించడం ఓ వరమైతే.. ఆర్యవైశ్య సేవా సమాజం ఆధ్వర్యంలో ఒక్కసారిగా 108 మంది వృద్ధ దంపతులకు కనకాభిషేకం చేయడం కోటి జన్మల పుణ్యఫలమని అభివర్ణించారు. 50 వసంతాల వైవాహిక జీవితాన్ని పూర్తిచేసుకున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాలకు చెందిన 108 మంది దంపతులు ఈ వేడుకలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి జి.నరసింహారావు, కోశాధికారి కె.మహేశ్వర గుప్తా, డి.నరసింహులు, వి.వెంకటేష్ గుప్తా, ఎన్.శ్రీరాములు, ఆర్.మహేష్, రామ్మూర్తి, జి.సుష్మాశేఖర్, శ్రీధర్, హారిక, జ్యోతి, రక్ష తదితర సభ్యులు, దంపతులు వారి కుటుంబీకులు పాల్గొన్నారు.



హాజరైన ఐదు రాష్ట్రాల వృద్ధ దంపతులు